తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట

యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం

04 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :



## భద్రాచల రైల్వే ప్రాజెక్టుకు

# కేంద్రం గ్రీన్‌సిగ్నల్!

- రూ.2,864 కోట్లతో 173.6 కి.మీ. రైల్వే లైన్.. 13 కొత్త స్టేషన్లు..
- గోదావరిపై కొత్త రైల్వే వంతెన.. 160 కి.మీ. వేగంతో రైళ్లకు ప్రణాళిక..

**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి రైలు ప్రయాణ సౌకర్యం మరింత చేరువ కానుంది. భద్రాచలం?మల్కన్‌గిరి రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సమాచారం. పాండురంగాపురం నుంచి ఒడిశాలోని మల్కన్‌గిరి వరకు సుమారు 173.6 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే మార్గాన్ని రూ.2,864 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం రైల్వే కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడనుంది. ముఖ్యంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు రైలు ప్రయాణం సులభతరం కానుంది.



**- గోదావరిపై భారీ రైల్వే వంతెన**

పాండురంగాపురం నుంచి ప్రారంభమయ్యే ఈ రైల్వే మార్గం గోదావరి నదిపై కొత్త రైల్వే వంతెన మీదుగా భద్రాచలాన్ని కలుపుతుంది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతానికి చేరుకునేలా మార్గాన్ని ప్రతిపాదించారు.

**- 13 కొత్త స్టేషన్లు**

ఈ రైల్వే లైన్‌లో 13 కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో పేర్కొన్నారు. దీంతో భద్రాచలంతో పాటు మార్గమధ్యంలోని గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది. ఈ మార్గం ఆయా ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని భావిస్తున్నారు.

**- 160 కి.మీ. వేగంతో రైళ్లు**

ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేలా ఆధునిక ప్రమాణాలతో ఈ రైల్వే మార్గాన్ని నిర్మించేందుకు మిగతా 2లో



## మహిళలు, చిన్నారుల భద్రతకు

# మరింత పటిష్ట చర్యలు

### జిల్లా మహిళా భద్రతా విభాగం ఏర్పాటు: ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**కొత్తగూడెం క్రైమ్, ,సెప్టెంబర్ 03 జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా మహిళా భద్రతా విభాగంను నూతనంగా గురువారం ఏర్పాటు చేశారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, కేసుల దర్యాప్తు మరియు పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, పునరావాసం తదితర కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించడం జిల్లా మహిళా భద్రతా విభాగం ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా మహిళా భద్రతా విభాగం సభ్యులతో సమావేశమై వారి విధులు, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, బాధితులకు అండగా నిలవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే పనిచేస్తున్న మహిళా భద్రతా బృందాలు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, మహిళా పోలీస్ స్టేషన్, కౌన్సెలింగ్ కేంద్రాలు తదితర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ మహిళలు, చిన్నారుల భద్రతకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణతో పాటు, నమోదైన కేసుల దర్యాప్తు మరియు పర్యవేక్షణలో నాణ్యతను పెంచాలని, బాధితులకు అవసరమైన చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సహాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ కస్తూరి, సిబ్బంది పాల్గొన్నారు.




# బస్సు వస్తుంది.. కానీ సీతారాంపురంలో ఆగదు!

- బస్టాప్ కోసం ఎదురుచూపులు..
- ఉమ్మడి బస్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామాల డిమాండ్..
- ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులు ఆపాలని గ్రామస్తుల డిమాండ్..
- పెద్ద గ్రామపంచాయతీకి బస్టాప్ లేకపోవడంపై తీవ్ర ఆవేదన..

**అశ్వాపురం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సీతారాంపురం గ్రామ ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మణుగూరు డిపోతో పాటు ఇతర డిపోల నుంచి నడిచే ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు గ్రామం మీదుగా వెళ్తున్నా సీతారాంపురంలో మాత్రం ఆగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతారాంపురం పెద్ద గ్రామపంచాయతీ కావడంతో చుట్టుపక్కల మిగతా 2లో

# మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు నిలవాలి



### కలెక్టర్ దివాకర టి.ఎస్..

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ అవకాశాలను పరిచయం చేస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకునేలా మెంటార్లు మార్గనిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏ స్వేర్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పెర్ఫార్మన్స్ గ్రేడింగ్ ఇండెక్స్, ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసి అంశాల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య, వివిధ కెరీర్ అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలపై తగిన అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ చుట్టూ ఉన్న పరిస్థితులను చూసి చదువుకోవటం వలన కలిగే ఉపయోగాల పై అవగాహన పరచాలి. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఎన్నో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి సంప్రదాయ కెరీర్‌లకే పరిమితం కాకుండా, తన ఆసక్తి, ప్రతిభకు అనుగుణంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించేలా ప్రోత్సహించాలన్నారు. పదో తరగతి కూడా పూర్తి చేయలేకపోయిన ఒక వ్యక్తి వీడియో ఎడిటింగ్ నైపుణ్యాన్ని నేర్చుకొని కంటెంట్ క్రియేటర్లకు వీడియో ఎడిటింగ్ చేస్తూ నెలకు సుమారు రూ.1.50 లక్షల వరకు సంపాదిస్తున్న ఉదాహరణను కలెక్టర్ వివరించారు. విద్య ఒక అంశమైతే, నైపుణ్యం మరో ముఖ్యమైన అంశమని, విద్యార్థులకు ఇటువంటి అవకాశాలను పరిచయం చేయాల్సిన బాధ్యత మెంటార్లపై ఉందన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడటం, తమ ఆలోచనలను వ్యక్తపరచడం, ఇతరులతో సంభాషించడం వంటి అంశాల్లో వెనుకబడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఒకరోజు ఉదయం నిద్రలేచిన వెంటనే ఆత్మవిశ్వాసం రాదని, ప్రతిరోజూ చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధిస్తూ ముందుకు సాగడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఆంగ్లంలో మాట్లాడేందుకు భయపడే విద్యార్థులు మొదట కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, తమ చుట్టూ ఉన్న వారితో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులు జరిగినా నిరుత్సాహపడకుండా నిరంతరం సాధన చేయాలని సూచించారు. నేను స్కూల్‌కి ఎందుకు వచ్చాను. చదువు పూర్తయ్యే నాటికి ఏ స్థాయికి చేరుకోవాలి? భవిష్యత్‌లో ఏం కావాలి?" అనే ప్రశ్నలకు

# మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు నిలవాలి :కలెక్టర్ దివాకర టి.ఎస్..

ప్రతి విద్యార్థి సమాధానం తెలుసుకునేలా మెంటార్లు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ముందుగా తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు దశలవారీగా చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేసేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. ములుగు జిల్లాలో ఇదే తరహా కార్యక్రమాన్ని నిర్వహించగా మంచి ఫలితాలు వచ్చాయని కలెక్టర్ గుర్తు చేశారు. పలువురు విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, డేటా సైంటిస్టులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఆస్ట్రోనాట్స్ తదితర విభిన్న కెరీర్‌లను ఎంచుకోవాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారని తెలిపారు.మెంటర్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి వెంటనే తాను ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించాలనేది లక్ష్యం కాదని, ముఖ్యంగా లక్ష్యం లేని విద్యార్థుల్లో లక్ష్యాలను, ఆశయాలను నింపడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మెంటర్లు కేవలం ఉపాధ్యాయులు సూచించిన అంశాలను విద్యార్థులకు చెప్పే వ్యక్తులుగా కాకుండా, వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దే క్యాటలిస్ట్‌లుగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమం ఉద్దేశాన్ని పూర్తిగా అర్థం చేసుకొని ప్రతి విద్యార్థిలో సానుకూల ఆలోచనలు, ఆశయాలు, ఆత్మవిశ్వాసం పెంచేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మంచి భవనం, అన్ని వసతులు ఉన్నప్పటికీ విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం అందకపోతే ఆశించిన ఫలితాలు సాధ్యం కావని కలెక్టర్ తెలిపారు. అందువల్ల మెంటర్లు విద్యార్థులతో నిరంతరం మమేకమై, వారి ప్రతిభను గుర్తించి, సరైన దిశలో నడిపించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి అందుబాటులో ఉన్న వివిధ విద్యా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పరిచయం చేసి, తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. మెంటర్ల కృషి ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ సదానందం, ఏయంవో పెసర ప్రభాకర రెడ్డి, స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీలక్ష్మి రెడ్డి, సంబంధిత అధికారులు, శిక్షకులు, మెంటర్లు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాచలం సమీపంలో టోల్ గేట్ ప్రారంభం

### రామగోపాలపురం వద్ద ప్రయాణికులపై టోల్ భారం

**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)**

జాతీయ రహదారి నెం.30 కింద విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారిలో భాగంగా భద్రాచలం-చింతూరు ప్రధాన రహదారిపై రామగోపాలపురం గ్రామం సమీపంలో టోల్ గేట్ గురువారం నుంచి ప్రారంభమైంది. భద్రాచలానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో ఈ టోల్ గేట్ ను ఏర్పాటు చేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారుల నుంచి టోల్ రుసుము వసూలు చేయనున్నారు. టోల్ గేట్ ప్రారంభంతో ప్రయాణికులు, స్థానిక వాహనాలు ఇకపై టోల్ చెల్లించాల్సి ఉంటుంది.

## ఆదివాసీ కుటుంబాలకు జన్మాష్టమి శుభాకాంక్షలు

**- చిన్నారుల సందడితో గిరిజన గ్రామాల్లో పండుగ వాతావరణం..**

**- ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ..**

**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)**

ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన కుటుంబాలు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించుకుంటారని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని జన్మాష్టమి, గోకులాష్టమిగా పిలుస్తారని, భక్తులు ఉపవాసాలు ఉండి స్వామివారిని పూజించడంతో పాటు పండ్లు, అటుకులు, బెల్లం, వెన్న, పెరుగు తదితరాలను నైవేద్యంగా సమర్పిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి ఉట్టి కొట్టే కార్యక్రమాలతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారని చెప్పారు. చిన్నారుల అల్లరి, వేషధారణలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. శ్రీకృష్ణుడి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, మరోసారి ఏజెన్సీ ప్రాంత ప్రజలందరికీ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

### చిన్నారులను ఆశీర్వదించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**



మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ సిపిఎం శాఖ సభ్యులు పిట్టల పాపారావు సంతోషి ల కుమార్తె కుమారుడు సాయి దర్శిని సాయి వెంకట్ ల ఓని పంచ కట్టు వేడుకల కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్కే బషీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను దొడ్డ లింగస్వామి రాముని బోయిన రవి చల్ల వెంకటేశ్వర్లు దొండేటి నిర్మల్ రావు సర్పంచ్ కామల్ల సువార్త సర్పంచ్ ఆరంపుల వినోద ఉపేందర్ ప్రసాద్ నాగాటి సురేష్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి మండలంలో నూతన సర్పంచుల సంఘం ఎన్నిక

### మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాయం రామ నరసయ్య,ఉపాధ్యక్షులు సుతారి రమాదేవి

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**



మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా అధ్యక్షులు పాయం రామనర్సయ్య, (రాఘవాపురం) ఉపాధ్యక్షులు సుతారి రమాదేవి (జిన్నెలాగూడెం) కార్యదర్శి వాసం సుస్మిత (ఆళ్లపల్లి)మండల సర్పంచు ల సంఘం కమిటీ సభ్యులుగా మోకాళ్ళ చంద్రశేఖర్ (రామంజగూడెం),కల్తి వెంకటేష్ అనంతోగు, ఏడుల్లా శ్రావణి (బోడయికుంట),వజ్జ ఉమా(పెద్ద వెంకటాపురం),ఊకే పాపయ్య,( రాయపాడు), పాయం సూర్యకాంతం,(అడవి రామవరం), బచ్చల.పాపారావు (దొంగతోగు), ఈసం.రుక్మిణి (తాళ్లపాతూరు),ఎన్నుకోవటం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాయం రామ నరసయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని మండల ప్రజలకు అవకాశాలు ఉన్నవారికి అభివృద్ధి ఫలాలు అందేటటు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతికి అద్దం.. గిరిజన మ్యూజియం

**- విద్యార్థుల్లో వారసత్వంపై అవగాహన పెంచుతున్న ప్రదర్శనలు**

**- ములుగు జిల్లా ప్రిన్సిపాల్ పి. రమాదేవి**

**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతూ నేటి తరానికి గొప్ప వారసత్వాన్ని పరిచయం చేస్తోందని ములుగు జిల్లా గిరిజన గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రమాదేవి అన్నారు. గురువారం కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులతో కలిసి మ్యూజియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో ప్రదర్శించిన గిరిజనుల పురాతన జీవన విధానం, ఆచారాలు, వేషధారణ, భాష, సంప్రదాయ వస్తువులు, వ్యవసాయ పనిముట్లు తదితర కళాఖండాలను విద్యార్థినులు ఆసక్తిగా తిలకించారు. గిరిజన జీవన విధానానికి సంబంధించిన అరుదైన వస్తువులను ప్రత్యక్షంగా చూడటం ద్వారా విద్యార్థుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై మరింత అవగాహన ఏర్పడుతుందని రమాదేవి పేర్కొన్నారు. కళాఖండాల చరిత్ర, వాటి ప్రాధాన్యతను తెలుగులో వివరించడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా మ్యూజియం సందర్శనకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని సూచించారు. కోయ భాషను నేర్చుకుంటూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న ఐటీడీఏ పీవో బి. రాహుల్‌కు కళాశాల తరఫున రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి. దుర్గా భవాని సౌజన్య, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.




# భద్రాచల రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్!

ప్రణాళిక సిద్ధం చేశారు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు నడిచేలా లైనును అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా భద్రత, వేగవంతమైన రైలు రాకపోకలకు అనుగుణంగా లెవల్ క్రాసింగ్‌లు లేకుండా మార్గాన్ని డిజైన్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

**- ఐదేళ్లలో పూర్తి లక్ష్యం**

ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే ప్రాజెక్టును సుమారు ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం ప్రాంతానికి రైలు రాకపోకలు పెరగడంతో పాటు పర్యాటకం, ఆధ్యాత్మిక పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభించే అవకాశం ఉంది. భద్రాచలం?మల్కన్‌గిరి రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే భద్రాచలం దేశంలోని ప్రధాన రైల్వే నెట్‌వర్క్‌తో మరింత బలంగా అనుసంధానమయ్యే అవకాశం ఉండటంతో స్థానికుల్లో, భక్తుల్లో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## బస్సు వస్తుంది..

## కానీ సీతారాంపురంలో ఆగదు!

నాలుగైదు గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం ఇక్కడికి వస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లో బస్సు ఎక్కాలంటే ముందుగా అశ్వాపురం లేదా మొండికుంటకు వెళ్లాల్సి వస్తోందని, చిన్నపిల్లలు, వృద్ధులతో 3?4 కిలోమీటర్లు ప్రయాణించడం తీవ్ర ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు ఆర్టీసీ మణుగూరు డిపో యాజమాన్యానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతులు అందించినా స్పందన లేదని వారు ఆరోపిస్తున్నారు. సీతారాంపురం?గొల్లగూడెం పరిసర గ్రామాలను కలిపి ఒక ఉమ్మడి బస్టాప్ ఏర్పాటు చేసినా తమకు అభ్యంతరం లేదని, కనీసం అన్ని రకాల బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గతంలో ఇదే మార్గంలో ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులు సైతం సీతారాంపురంలో ఆగేవని, ప్రస్తుతం ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత బస్సులు ఆపడం తగ్గిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చిందనే కారణంతో తమకు ప్రజా రవాణా దూరం కావడం అన్యాయమని వారు పేర్కొంటున్నారు.ఇప్పటికే బస్టాప్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ఆర్టీసీ యాజమాన్యం చెబుతున్న నేపథ్యంలో, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు పునరాలోచించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సీతారాంపురంలో వెంటనే బస్టాప్ ఏర్పాటు చేసి ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, డీలక్స్ సహా అన్ని బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ఆళ్లపల్లి మండలంలో నూతన సర్పంచుల సంఘం ఎన్నిక

### మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాయం రామ నరసయ్య,ఉపాధ్యక్షులు సుతారి రమాదేవి

ఆళ్లపల్లి సెప్టెంబర్ 3(జనంసాక్షి)మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా అధ్యక్షులు పాయం రామనర్సయ్య, (రాఘవాపురం) ,ఉపాధ్యక్షులు సుతారి రమాదేవి(జిన్నెలాగూడెం),కార్యదర్శి వాసం సుస్మిత(ఆళ్లపల్లి),మండల సర్పంచుల సంఘం కమిటీ సభ్యులుగా మోకాళ్ళ చంద్రశేఖర్(రామంజగూడెం),కల్తి వెంకటేష్ (అనంతోగు), ఏడుల్లా శ్రావణి (బోడయికుంట),వజ్జ ఉమా(పెద్ద వెంకటాపురం),ఊకే పాపయ్య,(రాయపాడు),పాయం సూర్య కాంతం, (అడవి రామవరం), బచ్చలపాపారావు (దొంగతోగు), ఈసం.రుక్మిణి(తాళ్లపాతూరు),ఎన్నుకోవటం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగాఎన్నికైన మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాయం రామ నరసయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని మండల ప్రజలకు అవకాశాలు ఉన్నవారికి అభివృద్ధి ఫలాలు అందేటటు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



### కాలేజీకి వెళ్లే విషయంలో మనస్తాపం

# విద్యార్థిని ఆత్మహత్య

✧లెంకలపల్లిలో విషాదం.. ✧18 ఏళ్ల డిగ్రీ విద్యార్థిని మృతి

✧ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఘటన..

✧కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**మర్రిగూడ, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
కాలేజీకి వెళ్లే విషయంలో తల్లిదండ్రులు సూచించడంతో మనస్తాపానికి గురైన ఓ డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.లెంకలపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల మౌనిక (18) సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. గత కొంతకాలంగా ఆమె కాలేజీకి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నట్లు సమాచారం. చదువును కొనసాగిస్తూ కాలేజీకి వెళ్లాలని తల్లిదండ్రులు సూచించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆమె మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తోంది.

**ఇంట్లో ఎవరూ లేని సమయంలో..**
బుధవారం సాయంత్రం ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో మౌనిక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కొద్దిసేపటి తర్వాత కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

**పోలీసుల దర్యాప్తు**
విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.యువతి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె అర్ధాంతరంగా మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటన గ్రామస్థులను తీవ్రంగా కలచివేసింది.

## బోడు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలి





**టేకులపల్లి, సెప్టెంబర్ 3(జనంసాక్షి):**
టేకులపల్లి నుండి బోడు వెళ్ళు ప్రధాన తారురోడ్డులో అందుగులగూడెం, ఆంజనేయపాలెం మధ్య గుంత ల మయంగా మారిందని దీనితో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి భూక్య హర్జ అధికారులను కోరారు.నిత్యం కోయగూడెం ఓసి నుంచి రద్దీగా వందలాది లారీలు తిరుగుతూ ఉండే ఈ రోడ్డు ఘోరమైన గుంతలు ఏర్పడి ఈ మధ్య కాలంలోనే ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలలో తిరగాలంటేనే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. గుంతలను తప్పించబోయి నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు ఇంత దుర్భరంగా ఉన్నప్పటికీ మరమ్మత్తులు చేపట్టడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల నాయకులు అనంతోజు చంద్రాచారి,తునికిపాటి ఆనందు, ఉరిమెళ్ళ వెంకటాచారి, లింగ,జయరాం తదితరులు పాల్గొన్నారు.







# రాజగోపాల్‌రెడ్డి పర్యటనలో రసాభాస..

❍సమస్యలు చెప్పేందుకు సమయం ఇవ్వలేదంటూ మహిళల ఆగ్రహం

❍ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై తీవ్ర ఆరోపణలు..

❍గతంలో ప్రకటించిన ఆర్థిక సాయం ఎక్కడంటూ నిలదీత

❍బస్సు సౌకర్యం లేక విద్యార్థుల ఇబ్బందులు..

❍రోడ్డు పనులపై మళ్లీ శంకుస్థాపన ఎందుకంటూ ప్రశ్నలు

**మర్రిగూడ/గట్టుప్పల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గట్టుప్పల్ మండలం అంతంపేటలో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా కొంతమంది మహిళలు, విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వివరించేందుకు ఎమ్మెల్యే తగిన సమయం ఇవ్వలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
నారాయణపూర్ మండలం లచ్చమ్మగూడెం నుంచి గట్టుప్పల్ మండలం అంతంపేట వరకు రూ.10.76 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు, అలాగే అంతంపేట నుంచి మర్రిగూడ మండలం శివన్నగూడెం వరకు రూ.13.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలకు కాకుండా రాజకీయ అనుబంధం ఉన్నవారికి ఇళ్లు కేటాయించారనే ఆరోపణలు చేశారు. ఆర్థికంగా ఉన్నవారికి ఇళ్లు మంజూరయ్యాయని, నిజమైన పేదలకు ఇళ్లు దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
అదేవిధంగా గతంలో గ్రామ పర్యటన సందర్భంగా మార్నింగ్ వాక్‌లో కొంతమందికి ఆర్థిక సహాయం, ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని ప్రకటించారని, అయితే ఇప్పటివరకు ఆ సాయం అందలేదని మహిళలు ఆరోపించారు. అయితగోని నరసింహకు రూ.5 లక్షలు, కొమ్మ జంగయ్యకు రూ.5 లక్షలు, అనిమల్ల పార్వతమ్మకు సొంత ఇంటి నిర్మాణం, జాపాల సోమలింగమ్మకు రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ అమలు కాలేదని వారు పేర్కొన్నారు. ఈ ప్రకటనలకు సంబంధించిన విషయాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం పొందినప్పటికీ, ఆర్థిక సాయం అందకపోవడంతో నిరాశకు గురయ్యామని తెలిపారు.

**'రెండేళ్ల క్రితమే శంకుస్థాపన.. పనులు ఎప్పుడు?'**
అంతంపేట-శివన్నగూడెం రోడ్డు పనులపై కూడా స్థానికులు ప్రశ్నలు సంధించారు. గతంలో ఇదే రోడ్డుకు శంకుస్థాపన చేసినప్పటికీ దాదాపు రెండేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదని, ఇప్పుడు మళ్లీ శంకుస్థాపన చేయడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామానికి సరైన రహదారి, బస్సు సౌకర్యం లేక ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**బస్సు సౌకర్యం లేక చదువులకు ఆటంకం**
గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడితే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

**ప్రశ్నించిన వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారా?**
గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రశ్నించిన మాడుగుల శివను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. అనంతరం శివను అరెస్టు చేశారన్న సమాచారంతో బీజేపీ మండల నాయకుడు రాజు అక్కడికి చేరుకోగా, తోకల యాదయ్య ఆయనపై దాడి చేసినట్లు సమాచారం. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.మొత్తంగా ప్రజల నిరసనలు, ప్రశ్నల మధ్య ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పర్యటన ఉద్రిక్త వాతావరణంలో ముగిసింది. గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో అసంతృప్తి కొనసాగితే భవిష్యత్తులో ఇదే తరహా నిరసనలు మరిన్ని చోటుచేసుకునే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలు ఎమ్మెల్యే రాజకీయ ప్రతిష్ఠపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

**కొత్తగూడెం 3 సెప్టెంబర్ జనంసాక్షి**
కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. 22ఏ ద్వారా నిషేధిత జాబితాలో పెట్టిన ప్రైవేట్ భూములను అందులో నుంచి విడుదల చేయాలని,రామవరం ప్రాంత వాసులకు పొజీషన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ 1000 రోజుల పాలనా వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పిలుపు మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావుల సూచనల మేరకు ఈ ధర్నా జరిగింది.ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ కండువాలు ధరించి, జెండాలు, ప్లకార్డులు చేతబట్టి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో 76 జీవో ప్రకారం కొత్తగూడెం మునిసిపాలిటీలో 10వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మెన్ సీతామహాలక్ష్మీ, మాజీ వైస్ చైర్మెన్ వేల్పుల దామోదర్ తెలిపారు. ఆ జీవో ప్రకారం సిద్ధంగా ఉన్న 4వేల పట్టాలను వెంటనే పేదలకు పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా రామవరం ప్రాంత వాసు లు ఇండ్లు కొనుక్కోలేక, అవసరాలకు అమ్ముకునే వీలులేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి వెంటనే పొజీషన్ సర్టిఫికెట్లు జారీ చేయా ల్సిందిగా ఆర్డీవోకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. "అబద్ధపు హామీలతో అధికారం -1000 రోజులుగా కాంగ్రెస్ మోసం", "అమలు కాలేదు ఒక్క గ్యారంటీ- హస్తం పతనానికి మాది గ్యారంటీ","ఆరు గ్యారంటీ లు ఎగ్గొట్టిన రేవంత్-నిన్ను ఇంటికి పంపడం మా వంతు"అని రాసిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్పోరేటర్ సాగర్ మల్హోత్రా, మాజీ కౌన్సిలర్లు బండారు రుక్మాంగధర్, అంబుల వేణుగోపాల్, నాయకులు ముద్దంగుల మహేష్, ఏమునరి శివ కృష్ణ, జూనూరి రాజేష్, ఖాజాభక్ష్, మాదాసు పద్మ, ధీకొండ సునీత, మనోజ్, జానీ, కాళీ, సచిన్, అమర్, సిద్ధూ, సుందర్, సురేందర్, చంద్రయ్య, సుధీర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీతక్క సంతా సభను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** విప్లవోద్యమ నాయకురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు,అమరుడు కామ్రేడ్ ధర్మన్న జీవిత సహచరి కామ్రేడ్ సీతక్క సంతాప సభ సెప్టెంబర్ 5వ తేదీన శనివారం ఉదయం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతాప సభలో ముఖ్యవక్తలుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకులు కె చ్చేల రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు, కామ్రేడ్ సీతక్క కూతురు కే కల్పన, సీతక్క కుమారుడు గంగసాని కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని సీవై పుల్లయ్య తెలిపారు. కామ్రేడ్ సీతక్క విప్లవద్యమంలో 60 ఏండ్లు ఆదివాసుల కోసం పేద ప్రజల పై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా సాయుధ దళాలలో రహస్యంగా పనిచేశారని, పార్టీ డివిజన్ జిల్లా నాయకురాలుగా అభివృద్ధి అయినారని, వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఖమ్మంలో తన కుమారుడు వద్ద ఉన్నారని తన 86 సంవత్సరాల వయసులో అమరురాలు అయినారని ఆయన తెలిపారు. సీతక్క మొదట ధర్మన్న తో సహా గుండాల ప్రాంతంలో పనిచేశారని,1976 లో పార్టీ నిర్ణయం మేరకు పశ్చిమగోదావరి జిల్లా ఏజెన్సీకి వెళ్లారని,1991లో నడవలేని స్థితిలో లీగల్గా ఉండాని, పని చేయాలనీ,పార్టీ నిర్ణయం మేరకు బహిరంగ కార్యకలాపాల్లో పనిచేశారని ఆయన తెలిపారు. సీతక్క సంతాప సభలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## సీఎం మహాసభను విజయవంతం చేయాలి

### - విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**
చిట్యాల మార్కెట్ యార్డ్ లో విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన సీఎం మహా సభ ను విజయవంతం చెయ్యాలని ఆయన అన్నారు చిట్యాల మండలం మరియు టౌన్ నుండి అధిక సంఖ్యలో సీఎం మహాసభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి మరియు జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ సభను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు నకిరేకల్ లో శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ ,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు, పోకల దేవదాస్ ,పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ, మండల అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లులు, కౌన్సిలర్లు కోఆపరేషన్ మెంబర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్లబంజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎడ్ల సుబ్బారావు మృతి ఘనంగా నివాళులర్పించిన మండల నాయకులు, సర్పంచులు



**పెనుబల్లి సెప్టెంబర్ 3( జనంసాక్షి)**
పెనుబల్లి మండలం ఎడ్ల బంజర గ్రామ వాస్తవ్యులు గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల సుబ్బారావు(56) గురువారం గుండెపోటుతో మృతి చెందారు, సుబ్బారావు గతంలో కూడా ఉప సర్పంచ్ గా పనిచేశారు, ఆయన సతీమణి ఎంపీటీసీ పనిచేశారు, ఆయన హఠాత్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆయన మృతదేహాన్ని పెనుబల్లి మండలంలోని అన్ని పార్టీల నాయకులు అన్ని గ్రామాల సర్పంచులు సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పారంపర్య వైద్యుల మహాసభలకు ఐటిడిఏ పీఓ బి రాహుల్‌కు ఆహ్వానం..



**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)**
పారంపర్య వైద్యుల మహా సంఘం (పీవీఎంఎస్) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌ను పారంపర్య వైద్యులు ఆహ్వానించారు. గురువారం భద్రాచలంలోని పీఓ చాంబర్‌లో ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసి మహాసభల వివరాలను తెలియజేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో భద్రాచలం రామాలయం సమీపంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి భవన్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ నిర్వాహకులను అభినందిస్తూ, ఆయుర్వేద వైద్య విధానంలోని మూలాలను సామాన్య ప్రజలకు చేరువ చేసేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీవీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్య రామంచి శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వైద్య జి. సుగుణారావు, వైద్యులు తూము రమేష్, దశరథ్ రజువా, కె. మహేందర్, తీగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్



**కల్లూరు సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**
తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్, ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు మువ్వ విజయబాబు పుట్టినరోజును పురస్కరించుకొని కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరు జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్లూరుమండల స్థాయి ఖో ఖో టోర్నమెంట్ ను కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మాజీఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఏర్పాటుచేసిన మండల స్థాయి బాలుర ఖో ఖో టోర్నమెంట్ కల్లూరు మినీ స్టేడియంలో కోలాహలంగా జరిగాయి.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగా కల్లూరులో ఖోఖో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దృఢత్వానికి తోడ్పడుతాయని విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఉన్నతంగా రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. క్రీడల్లో రాణించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ మండల స్థాయి ఖో ఖో పోటీల్లో గెలుపొందిన నాలుగు జట్లకు 6వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, మున్సిపాలిటీవైస్ చైర్మన్ శీలం కొటేశ్వరి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావ, ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,పెద్దబోయిన శ్రీనివాసరావు, తక్కెలపాటి దుర్గాప్రసాద్ ,వేము దినాకర్, మేకల రవికుమార్, మాజీ ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకూ అండగా ఉంటా

### - ఐజెయూ ఇమంది ఉదయ్



**ములకలపల్లి సెప్టెంబర్ 3 జనంసాక్షి:**
ఇటీవల మానభంగం, హత్య జరిగిన మండలంలోని చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష కుటుంబ సభ్యులను తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పరామర్శ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సంఘటన జరిగిన రోజు నుండి నా పరిధిలో చేతనయినంత సహాయం ఈ కుటుంబానికి చేసినానని, వ్యవస్థలను కదిలించడంలో నా వంతు ప్రయత్నం కూడా చేయగలిగానని ఆయన చెప్పుకొచ్చారు. న్యాయం జరిగే వరకూ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ మా టీం అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఈర్ల రామ్మోహన్ రావ్, ఎరపుల సుధాకర్, ఇష్ట్ర సైదులు, సిమకుర్తి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజులు దాటినా అమలు కాని వంద రోజులు హామీలు

## మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి): ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాలను విస్మరించిందని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న రైతు నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మామునూరులో భారీ రైతు నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో ర్యాలీగా తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కమల్‌రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్క ఆరు గారంటీ హామీల కార్డును ప్రజలకు అందించి, దానిని భద్రంగా దాచుకోవాలని చెప్పారని గుర్తుచేశారు. రూ.100 స్టాంప్ పేపర్‌పై హామీలు రాసి ఇస్తామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. హామీలను అమలు చేయకపోవడంతో ఆ హామీ కార్డు ఇప్పుడు 'కాంగ్రెస్ బాకీ కార్డు'గా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడిని హామీల అమలుపై నిలదీసి ప్రజలకు రావాల్సిన బాకీని అడిగి వసూలు చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. పుట్టిన బిడ్డకు అందాల్సిన కేసీఆర్ కిట్ నుంచి విద్యార్థులకు ఫీజు కార్డులు, యువతులకు స్కూటీలు, వివాహమైన మహిళలకు రూ.1.16 లక్షలకు అదనంగా తులం బంగారం, ఆసరా పింఛన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు. రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.15 వేలు, ఆటో కార్మికులకు రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను సైతం ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధిగా స్థానిక ఎమ్మెల్యే చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కమల్‌రాజ్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన పనులకు ఇప్పుడు కొత్త రంగులు అద్దుతూ తమ ఖాతాలో వేసుకోవడం తప్ప.. కొత్తగా ప్రజలకు కనిపించే అభివృద్ధి ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పుట్టిన బిడ్డ నుంచి పండు వృద్ధుల వరకు విద్యార్థుల నుంచి రైతులు, రైతు కూలీలు, ఆటో కార్మికుల వరకు ప్రతి వర్గానికి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వం.. హామీలను పక్కనపెట్టి కాలయాపన చేయడం దారుణమన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి వెయ్యి రోజులు పూర్తయినా హామీల అమలు పూర్తిస్థాయి లో జరగలేదని విమర్శించారు. ఇన్ని రోజులు గడిచినా కొత్త మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇక ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదు, మీ పప్పులు ఉడకవు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి అండగా బీఆర్ఎస్ నిలుస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కమల్‌రాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లు శీలం రామకోటారెడ్డి, వేల్పుల బెంజిమెన్, కొల్లు శ్రీనివాసరావు, మండల నాయకులు శీలం నారాయణరెడ్డి,, గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి, బొర్రా నరసింహారావు, యరమల కృష్ణారెడ్డి, కోట శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు, షేక్ బహదూర్ ఖాన్,, బ్రహ్మానందరెడ్డి, వెంకటనర్సిరెడ్డి, తిరుపతిరావు, గద్దల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కాళేశ్వరావు,, రవి, సీతారామిరెడ్డి, పూర్ణారెడ్డి, మల్లారపు బాలాజీ, వెంకటేశ్వరావు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన ర్యాలీ





కల్లూరు సెప్టెంబర్ 3(జనం సాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతులకు చేసిందేమీ లేదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన వెల్లడించారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కృష్ణా ఫ్రూట్ మార్కెట్ నుండి చంద్రుపట్ల క్రాస్ రోడ్ వరకు జాతీయ రహదారిపై మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ట్రాక్టర్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా తల్లాడ, కల్లూరు ప్రాంత రైతులకు గోదావరి జలాలను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అవసరమైతే ఇరిగేషన్ కార్యాలయా లను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని చివరకు చెప్పులు, ఆధార్ కార్డులు లైన్లో పెట్టుకునే దుస్థితి ఏర్పడిందని సండ్ర విమర్శించారు. యూరియా కోసం యాప్ విధానం తీసుకొచ్చి రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా, సీతారామ ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శన మని సండ్ర పేర్కొన్నారు. కల్లూరు ప్రాంత రైతాంగానికి సాగునీరు అందుతున్నదంటే అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, కృషి ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసి లు కట్టా అజయ్ కుమార్, జర్పుల లీలావతి, మేకల కృష్ణ, లక్కినేని రఘు, వివిధ పంచాయతీల సర్పంచులు వేము కృష్ణ, జినుగు శ్రీనివాసరావు, కాటమనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, పోట్రు శ్రీనివాస రావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ లు పెడకంటి రామకృష్ణ, ఎండి ఇస్మాయిల్, సయ్యద్ రేష్మ ఇంతియాజ్, కనపర్తి శ్యామల రాజకుమార్, కళ్యాణపు నవ్య కొండలరావు చౌదరి, లక్కినేని రఘు, దార్ల చిన్న లక్ష్మీ నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, నర్వనేని పెద్ద అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద బోయిన మల్లేశ్వరావు, కళ్యాణపు కొండలరావు, కొటికలపూడి కళ్యాణ కిషోర్, ఉబ్బన వెంకటరత్నం, సయ్యద్ రావుఫ్, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్, చారు గుండ్ల సందీప్ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.



## డిజిటల్ పంట సర్వేను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారిబోయినపల్లి సాయి శివ

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి): మండల పరిధిలో సకినవీడు గ్రామంలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న డిజిటల్ పంట సర్వేను పరిశీలించి, వాలంటీర్లకు డిజిటల్ పంట నమోదు పైన పలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రతి కమతంలో రైతులు వేసిన పంటలను త్వరితగతిన మరియు కచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో డిజిటల్ పంట సర్వే నిర్వహించేటప్పుడు రైతులు కూడా భాగస్వామ్యం అవ్వాలని, రైతులు వేసిన పంటలు, రకాలు మరియు నీటి వనరుల వివరాలు తెలపడం ద్వారా పంట సర్వేను త్వరగా పూర్తిచేయవచ్చు అని పేర్కొన్నారు. డిజిటల్ పంట సర్వే ద్వారా నమోదు చేసిన పంట వివరాలను పంటల కొనుగోళ్లకు, పంట నష్టపరిహారం, రైతు రుణాలు వంటి వివిధ ప్రభుత్వ పథకాలు అందించడానికి ప్రామాణికంగా తీసుకుంటారు అని తెలియజేశారు. అలాగే రైతులకు కావాల్సిన వాతావరణ సమాచారం మరియు వివిధ పంటలలో అవసరమైన సూచనలు మరియు సలహాలు అందించడానికి ఈ డిజిటల్ పంటసర్వేదోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి నాగినేని నాగసాయి, వాలంటీర్ రేళ్లచెర్ల దినేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



కల్లూరు సెప్టెంబర్ 3(జనం సాక్షి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కల్లూరు సాంఘిక సంక్షేమ పాఠశాల ఉ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశా లను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూవిద్యా రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రిన్సిపాల్ కనకదుర్గ తో కలిసి విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు, బ్యాగులు, బెడ్ షీట్లు, అందజేశారు. తొలుత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు గురుకుల పాఠశాల కల్చరల్ బృందం విద్యార్థులు భాజభజంత్రీలతో ఘన స్వాగతం పలికారు . కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్, కల్లూరుఏఎంసీ మాజీ చైర్మన్ భాగం నీరజాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్ దాసరి సుధారాణి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, భాగం ప్రభాకర్, అంకిరెడ్డి సత్య నారాయణరెడ్డి, మట్టా రామ కృష్ణ, కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5న సీఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్ పర్యటన

## ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ బి.చంద్రశేఖర్







**నల్గొండ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ నెల 5న నకిరేకల్ పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.గురువారం నకిరేకల్ పట్టణంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.సీఎం రేవంత్‌రెడ్డి నకిరేకల్‌లో నూతనంగా నిర్మించిన ప్రాంతీయ వైద్యశాలను ప్రారంభించనున్నారు.అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మండల్ ఆఫీస్ కాంప్లెక్స్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.ప్రాంతీయ వైద్యశాలను పరిశీలించిన కలెక్టర్.. ప్రారంభోత్సవానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు లైటింగ్, పూల అలంకరణ చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు, వార్డులు, టాయిలెట్లు, లిఫ్టులు, ఆపరేషన్ థియేటర్లు, సూపరింటెండెంట్ గది తదితరాలను ముందుగానే శుభ్రపరిచి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆస్పత్రిలో స్టాండ్‌బై జనరేటర్‌ను కూడా అందుబాటులో ఉంచాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృనాయక్, సూపరింటెండెంట్ శోభారాణిని ఆదేశించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. సభా వేదిక, వాహనాల పార్కింగ్, శిలాఫలకాల ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవసరమైన కుర్చీలు, టెంట్లు, తాగునీరు తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వీవీఎం పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్.. నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద డబుల్ బ్యారికేడింగ్, లైటింగ్, గ్రీన్‌రూమ్ ఏర్పాట్లు చేయాలని, భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ పున్నమోహన్, ఈఈ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సతీష్, తహసీల్దార్ యశ్వంత్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, ఫైర్, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇల్లు టార్గెట్

## సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి..




**నల్గొండ ప్రతినిధి,సెప్టెంబర్ 3, (జనంసాక్షి):** నల్గొండ పట్టణంలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం నల్గొండ పాతబస్తీ ప్రాంతానికి చెందిన నదీమ్ (25), షేక్ రిజ్వాన్ (26), మహమ్మద్ అబ్దుల్ సమీర్ (23) ముఠాగా ఏర్పడి గత రెండు నెలలుగా పట్టణంలోని వివిధ కాలనీల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్నారు. చెడు వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, మొత్తం 5 దొంగతనం నేరాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి 30 తులాల వెండి ఆభరణాలు, 4 గ్యాస్ సిలిండర్లు, 3 బ్యాటరీలు, 4 సెల్‌ఫోన్లు, రూ.14,500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురికీ గతంలో నేర చరిత్ర ఉండి జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఆదేశాల మేరకు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, వెంకట్ నారాయణతో పాటు పోలీసు సిబ్బంది రబ్బానీ, సాగర్ల శంకర్, అంజద్, కిరణ్, అంజయ్యలు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు.నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అభినందించారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో

# సూర్యాపేట టిపిఓ

- సూర్యాపేట టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తింపు
- సూర్యాపేటతో పాటు హైదరాబాద్‌లోని ఇళ్లు, కార్యాలయాలలో ఏసీబీ సోదాలు



**సూర్యాపేట (జనంసాక్షి):** ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, కోదాడ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వి.సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది.నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సోమయ్య నివాసం, కార్యాలయంతో పాటు ఆయన బంధువులు, సహచరులకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను ఏసీబీ అధికారులు గుర్తించారు.ఇందులో సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.వీటిలో ఒక జీ ప్లస్ వన్ భవనం, ఒక జీ ప్లస్ టూ భవనం, ఒక జీ ప్లస్ ఫోర్, పెంట్‌హౌస్ భవనం, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి.సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ పేర్కొంది.సోదాల్లో రూ.463990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు. అదే విధంగా 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు.సోమయ్యకు చెందిన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా అధికారులు పేర్కొన్నారు. ఇంట్లోని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు.

**రూ.49 లక్షల గోల్డ్ లోన్**

పొందినట్లు ఏసీబీ గుర్తించింది. విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తులు, నగదు, బంగారం, వాహనాలు తదితరాలను కలిపి సోమయ్యకు సంబంధించిన ఆస్తుల మొత్తం విలువను రూ.3,54,36,490గా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అనంతరం సోమయ్యను హైదరాబాద్‌లోని ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరిచినట్లు వెల్లడించారు.కేసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన పక్షంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం కోసం ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను సంప్రదించవలసిందిగా కోరారు. ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ లో తెలంగాణ ఏసీబీ, మాజీ,పూర్వపు ట్విట్టర్ ఏతెలంగాణ ఏసీబీ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుం దని తెలిపారు. బాధితులు, ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

## మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య.

**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 3 (జనంసాక్షి)**

పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ పాలెం గ్రామంలో కురవి?కోదాడ జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలపై మరిన్ని భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వ అవకాశవాద విధానాలకు నిదర్శనమన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కార్పొరేట్ వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను విడనాడి ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కుర్ర వెంకన్న, ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి రెంటాల యాదగిరి, టీయూసీఐ నాయకులు రెంటాల రామదాసు,శీలం లెనిన్,కొట్టె రమేష్, గుమ్మడి వీరబాబు, కందుల వెంకటేశ్వర్లు,మద్దెల రాంబాబు, గుర్రం రమేష్,దరిపల్లి లక్ష్మయ్య దితరులు పాల్గొన్నారు.



# అసలు దొరే ఫాం హౌస్‌కు పరిమితం..
# పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలి..!

○ అధికారం కోల్పోయారనే అక్కసుతోనే విమర్శలు చేస్తున్నారు ○ 3475 రోజుల్లో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదు
○ తెలంగాణలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అద్భుతం.. ○ అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం..
○ పాలేరులో మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే.. ○ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
○ వెయ్యి రోజుల సంబరాల్లో భాగంగా కూసుమంచిలో భారీ ర్యాలీ..






**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 3(జనంసాక్షి)**
'తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లు విధ్వంసకర పాలన సాగించిన బీఆర్ఎస్ పార్టీ పెద్ద దొరే ఫాం హౌస్ కు పరిమితమయ్యారు.. పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలి' అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం పరిధిలోని నాయకన్ గూడెం నుండి కూసుమంచి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో ముందుకు సాగుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపారు. కూసుమంచి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల తీరును ఎండగడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అధికారం కోల్పోయారనే అక్కసుతో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 3,475 రోజుల పాటు పాలించినా ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాల గృహ అవసరాల నిమిత్తం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత ఇందిరమ్మ రాజ్యానికే దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించామని, ఉద్యోగ నియామక పత్రాలు అందించామని వివరించారు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడాను తమ ఇందిరమ్మ పాలనలో చూపామని అన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చాం..**

ప్రజల దీవెనలతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల ఇంటి గడపలకు చేర్చి వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, దళిత, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వ లబ్ధి కలిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

**పాలేరులో మళ్ళీ గెలిచేది కాంగ్రెస్సే..**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాలేరు నియోజకవర్గానికి రూ.కోట్లాది నిధులను తీసుకొచ్చి సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. భవిష్యత్ లో ఇంకెంతో చేస్తానని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పాలేరు రిజర్వాయర్ ను తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇక్కడి రైతులను విస్మరించి మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు నీటిని తరలించారని విమర్శించారు. ఇప్పుడు గుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్లుగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడానికి కొంచెమైనా సిగ్గుండాలని తీవ్రంగా హెచ్చరించారు. పాలేరు అంటేనే కాంగ్రెస్ అడ్డా అని వ్యాఖ్యానించారు. పాలేరు నియోజకవర్గం అంటే తనకు సొంతిల్లు అని, ఎవరెన్ని పొర్లుదండాలు పెట్టినా, మళ్ళీ ఇక్కడ గెలిచేది, నిలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్సే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హఫీజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, పాలేరు సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సాధారణ జీవితంలో మాదక ద్రవ్యాలు : ఎక్సైజ్ డిసి సోమిరెడ్డి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
సమాజంలో మాదకద్రవ్యాలు సాధారణ జీవితంలో ప్రవేశించాయని వీటిని నిర్మూలించేందుకు ప్రతి విద్యార్థి తోడ్పాటును అందించాలని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి విద్యార్థులకు హితవుపలికారు. గురువారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రథమ సంవత్సరం ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా మాదకద్రవ్యాలను ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థిలే అధికంగా వాడుతున్నట్లు ఆయన ఆందోళన చెందారు. సరదాల కోసం డ్రగ్స్ వాడితే అది మీ జీవితాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోకుండా స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందడుగు వేయాలన్నారు. ఖమ్మం సిఐబి బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ నుంచే తమ భవిష్యత్తును ఏర్పరచుకునేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుత కాలంలో డిగ్రీకి ఆదరణ పెరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ బి. ప్రసేన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను మరింత పెంపొందించుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ఖమ్మం ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీలోనే అత్యధికంగా విద్యార్థులు వ్యసనాలకు బానిసవుతున్నారని దీనిని తల్లిదండ్రులు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రక్స్ వాడటం వల్ల అనారోగ్యాలకు గురికాడమీ కాకుండా మంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న తమ విద్యా సంస్థ ద్వారా అత్యుత్తమ స్థాయిలలో వివిధ రంగాలలో ఉన్నారని వారిని పూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలన్నారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణను రూపొందించుకొని ఆశయాలను నెరవేర్చుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 03 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీ. చీన్యా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వర్షాలు, గాలిదుమ్మల కారణంగా కళాశాల ఆవరణలో పడిపోయిన చెత్తాచెదారం, తరగతి గదులకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి పరిసరాలను శుభ్రం చేసినట్లు తెలిపారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిత్యజీవితంలో భాగం కావాలని అన్నారు. అనంతరం సీహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కళాశాల, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీ. శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులతో కలిసి కళాశాల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలి మెట్టు?స్వచ్ఛతే మన బాధ్యత" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలి : సి.పి.ఐ మాస్ లైన్

## తాసిల్దార్ వీరభద్ర నాయక్ కు వినతిపత్రం

**పెనుబల్లి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సి.పి.ఐ మాస్ లైన్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల తాసిల్దార్ వీరభద్ర నాయక్ కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజర్ మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా పెంచడం వల్ల ఎరువులు, నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోతున్నాయని,దీని వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలపై అధిక భారం పడుతుందనిఅన్నారు. సన్న,చిన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బ తీసేవిధంగా ధరల పెరుగుదల కొనసాగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మరోవైపు ప్రజల పై భారాలు మోపడం అవకాశవాద రాజకీయాలకు ధ్వంద ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కార్పొరేట్ అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు అందుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ధరలు పెరగటంతో నెలవారి ఖర్చులు గణనీయంగా పెరిగాయని, ధరల నియంత్రణకు కేంద్రప్రభుతం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వరావు, మహేష్, ప్రభు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.






## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ములకలపల్లి సెప్టెంబర్ 3 జనంసాక్షి :**
మండలం లోని చౌటిగూడెం గ్రామానికి చెందిన నర్సు ఊకె శిరీష మృతి చెందిన ఘటనపై ఆమె కుటుంబ సభ్యులను గురువారం నాడు వారి స్వగృహం లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, బత్తుల అంజి, ఓఆ జహీరుద్దీన్, తాండ్ర ప్రభాకర్, పాలకుర్తి సుమిత్, కుంజా వినోద్, కారం సుధీర్, గాడి తిరుపతి రెడ్డి, మండల నాయకులు, అనుబంధ సంఘ నాయకులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యం కాదు.. రావణ రాజ్యం!

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ధ్వజం

**అశ్వాపురం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆరోపించారు. రైతు రాజ్యం వస్తుందని ఆశిస్తే.. రావణ రాజ్యం వచ్చిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మొండికుంట ప్రధాన రహదారిపై గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రైతు భరోసా రూ.15 వేలు, సన్న వడ్లకు రూ.500 బోనస్, కౌలు రైతులకు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేల ఆత్మీయ భరోసా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "షాపుల్లో యూరియా లేదు.. యాపుల్లో దొరుకుతుందా?" అంటూ యూరియా కొరతపై ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులకు అవసరమైనంత యూరియాను సకాలంలో అందించాలని కోరారు. అశ్వాపురం రైతాంగానికి సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి నీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే నెల్లిపాక శివారులోని సుమారు 1,000?1,100 ఎకరాల భూములకు సంబంధించిన 190 నంబర్ సమస్యను పరిష్కరించి, రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, కంచగట్ల వీరభద్రం, మొగిళ్ల వీరారెడ్డి, చిలక వెంకటరమయ్య, తూము రాఘవులు, సర్పంచులు మద్రి సంధ్య, మంద్రు రామకృష్ణ, కోండ్రు సోమయ్య, ముర్రం సమ్మయ్య, లకావత్ రామారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ఉపసర్పంచులు దేవనబోయిన మహేష్, గాడిద మహేష్తో పాటు గొర్రెముచ్చు వెంకటరమణ, బొర్రా శ్రీను, గుంపెన శ్రీను, నజీర్ సోను, కడారి వేణు, డాక్టర్ బాబు, ఇసంపల్లి పున్నారావు తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.






## ఆకట్టుకున్న న్యూట్రీవేవ్ ఫుడ్ ఫెస్టివల్

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
పోషకాహారమే నేటి వేగవంతమైన ఆధునిక జీవనవిధానంలో శక్తివంత మైనదని ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.గురువారంనాడు జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఐ.క్యూఏసి- డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ - గర్ల్స్ సేఫ్టీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూట్రీవేవ్-ఫుడ్ ఫెస్ట్ ను ప్రారంభించి, విద్యార్థులకు సందేశాన్ని అందించారు. పోషకాహార ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలని కోరారు.దైనందిన జీవితంలో రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. త్రుణధాన్యాల వినియోగం పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు ప్రకృతిసిద్ధమైన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, మైక్రోబయాలజీ విభాగాధిపతి అనితకుమారి, గర్ల్స్ సేఫ్టీ క్లబ్ కోఆర్డినేటర్ డా.గౌసియా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఫెస్టపోటిలో ప్రతిభ చూపినవారికి బహుమతులను అందజేశారు.కాగా రానున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులకు ఆటలపోటీలను నిర్వహించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో వచ్చి పండుగ శోభను తెచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాణి మిశ్రా మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మదినాన్ని శ్రీకృష్ణాష్టమిగా జరుపుకుంటామని, ఈ పర్వదినాన్ని గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతి అనే పేర్లతో పిలుస్తారని తెలిపారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ మరియు ధర్మసంస్థాపన కొరకు మహావిష్ణువు తన ఎనిమిదవ అవతారంగా భూమిపై జన్మించిన పవిత్ర దినమే కృష్ణాష్టమి అని వివరించారు.అనంతరం కొత్తగూడెం జోన్ ఏజీఎం వీరన్న మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారాల్లో శ్రీకృష్ణావతారానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. భగవంతుని అన్ని అవతారాల్లో సంపూర్ణ అవతారంగా శ్రీకృష్ణుడిని పూజిస్తారని పేర్కొన్నారు. లోకాన్ని పీడిస్తున్న కంసుడు, జరాసంధుడు, శిశుపాలుడు వంటి రాక్షసులను అంతం చేయడానికి, మహాభారత యుద్ధం ద్వారా ధర్మాన్ని నిలబెట్టడానికి కృష్ణావతారం జరిగిందని వివరిస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం, పిపిటి ఇన్చార్జ్ బండారు శిరీష, ఉపాధ్యాయులు చందన, భావన ,భవాని జనిత విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఉట్టి కొట్టించి కార్యక్రమాన్ని కోలాహలంగా ముగించారు.





## చెక్ బౌన్స్ కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

**భద్రాచలం సెప్టెంబరు 03 (జనంసాక్షి)**
చెక్కులు బౌన్స్ అయిన ఘటనకు సంబంధించి నమోదైన మూడు కేసుల్లో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జేఎఫ్సీఎం) కోర్టు నిందితుడికి జైలు శిక్ష విధించింది. కేసు వివరాల ప్రకారం.. 2019లో ఖమ్మంకు చెందిన కాంట్రాక్టర్ కిలారు శ్రీనివాసరావు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వద్ద వివిధ దఫాల్లో మొత్తం రూ.22 లక్షలు అప్పుగా తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అప్పు మొత్తానికి సంబంధించి మూడు చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ చెక్కులను బ్యాంకులో సమర్పించగా అవి బౌన్స్ అయ్యాయి. దీంతో పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి భద్రాచలం జేఎఫ్సీఎం కోర్టులో కిలారు శ్రీనివాసరావుపై మూడు వేర్వేరు చెక్ బౌన్స్ కేసులు దాఖలు చేశారు.కేసుల్లో ఇరుపక్షాల వాదనలు పూర్తైన అనంతరం గురువారం కోర్టు తీర్పు వెలువరించింది. 4టిమూడు కేసుల్లోనూ నిందితుడికి ఒక్కో కేసులో ఆరు నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ జేఎఫ్సీఎం కోర్టు న్యాయమూర్తి శివ నాయక్ ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత చెక్కుల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కూడా కోర్టు ఆదేశించింది. ఫిర్యాదుదారు తరపున న్యాయవాది కిషోర్ వాదనలు వినిపించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఆత్మ కమిటీ (ఏఓం) చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ ఏనగండ్ల సుధాకర్ మరియు డైరెక్టర్లను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా సన్మానించి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులు ఎదుర్కొంటున్న



సమస్యలను పరిష్కరించడంలో ఆత్మ కమిటీలు కీలకపాత్ర పోషించాలి. ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలు పూర్తిస్థాయిలో చేరేలా కమిటీ సభ్యులు కృషి చేయాలి. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎనగండ్ల సుధాకర్ తో పాటు నూతన డైరెక్టర్లందరికీ అభినందనలు



తెలిపారు. తమపై ప్రభుత్వం, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేయాలి. ఆలేరు నియోజకవర్గాన్ని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సమన్వయంతో పనిచేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ నూతన చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతు ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు చిన్ననాటి నుండే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అని పిల్లల్లో ఆధ్యాత్మిక భావనను, నైతిక విలువలను పెంపొందించేందుకే పాఠశాలలో ఇలాంటి పండుగలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నాము అని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే ఘట్టం అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**



## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి :ఎంపిడిఓ స్వర్ణలత

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఎంపిడిఓ స్వర్ణలత, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అన్ని గ్రామాల ఆఫీస్ బేరర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, మహిళా సభ్యులు హాజరయ్యారు. మండల మహిళా సమాఖ్య యొక్క ఆడిట్ నివేదికను సమర్పించారు. మండల సమాఖ్య 2025-26 ఆర్థిక సంవత్సరం నందు రూ. ఒక లక్ష 47వేల 632 లాభాల్లో ఉందని మహిళా అధ్యక్షురాలు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ స్వర్ణలత మాట్లాడుతూ చేయూత పెన్షన్స్, బాల్య వివాహాలు, మహిళా సాధికారత, ఓపెన్ ఇంటర్, ఓపెన్ టెన్త్ చేయుటకు ఆసక్తి గల వారిని ప్రోత్సహించాలని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక రుణాల మంజూరుకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు మహిళలకు వివిధ బ్యాంకుల ద్వారా 9 కోట్ల 86 లక్షలు వరకు ఆర్థిక రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీనిధి ద్వారా ఒక కోటి 50 లక్షల వరకు అప్పులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం యాదయ్య మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి లక్ష్యాలను వాటి అమలుకు గల ప్రణాళికలను మహిళలకు వివరంగా వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మేనేజర్ భీముడు, టీజీబి ఫీల్డ్ ఆఫీసర్స్ అభిలాష్, రాజేష్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, మదిన్, బాబు, భారతి, సరిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖ తొలగింపు దుర్మార్గం

### చండూరు పట్టణ పద్మశాలి సంఘం ఆగ్రహం

**చండూరు, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా మంత్రి, పద్మశాలి బిడ్డ శ్రీమతి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి అర్ధాంతరంగా తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని చండూరు పట్టణ పద్మశాలి సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధులు స్థానికంగా అత్యవసర సమావేశం నిర్వహించి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, బీసీ వర్గానికి చెందిన బలమైన మహిళా నాయకురాలికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించి ప్రోత్సహించాల్సింది పోయి, వివక్షతో బాధ్యతల నుంచి తప్పించడం వెనుకబడిన వర్గాలను, మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు, ప్రత్యేకించి ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన బీసీ ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వాల కనీస ధర్మమని గుర్తుచేశారు. ఈ తొలగింపు నిర్ణయం బీసీల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ పెద్దలు తక్షణమే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, కొండా సురేఖకు తిరిగి సముచిత గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలను, పద్మశాలి సమాజాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రైతు దర్నాకి వెల్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును గురువారం మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్. వారివెంట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

## కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి: కాంగ్రెస్

**వలిగొండ, సెప్టెంబర్ 3( జనం సాక్షి )**
ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రతిపక్ష హోదాను కొనసాగిస్తున్న మాజీ సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వలిగొండలో మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పదవిలో కొనసాగడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**
ప్రజా పాలనకు పెద్దపీట వేస్తూ,ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సమావేశం నిర్వహించారు. రైతుల సంక్షేమం,మహిళల ఆర్థిక సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు,విద్యా , వైద్య రంగాల బలోపేతం,పేదలకు సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ,సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చెన్నకేశ వెంకయ్య,లకావత్ సైదులు, కరణం హనుమయ్య,అమెరున్ బి దాదాబుడే, మాలావత్ శారద సామ్య నాయక్, దొండపాడు ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు చిలకల శ్రీనివాసరెడ్డి,కాకునూరి హనిమిరెడ్డి,మోర్తాల సీతారెడ్డి,వేము లూరి



రంగాచారి,మధిర వెంకట రెడ్డి,షేక్ మతిన్,షేక్ జానీమియా,వాంకుడోత్ హుస్సేన్, పరిమి రాంబ్రహ్మం,చింతిరాల సురేందర్, షేక్ మునాఫ్, చింతిరాల రవీందర్, శ్రీను, కిరణ్, అంజి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా పాలన ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

# గత పది10 ఏళ్ల పాలల్లో చేసింది ఏమి..

◆ సమాధానం చెప్పి ధర్నాకు హాజరు కావాలి ◆ హామీలన్నీ గాలికి వదిలేసిన బిఆర్ఎస్

◆ ఐదేళ్లు పూర్తి అవకుండానే శాసనసభ రద్దు చేసిన ఘనత బిఆర్ఎస్ ది

◆ శాసనసభకు హాజరుకాని ప్రతిపక్ష నేత ◆ ప్రజలకి ఏమి న్యాయం చేస్తారు

◆ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**జనంసాక్షి మిర్యాలగూడ :** పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్లనే ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బుటకపు మాటలతో ధర్నా చేపడుతున్నారని, శాసనసభకు హాజరు కాకుండా ప్రతిపక్ష నేత ఫామ్ హౌజ్ లకు పరిమితమయ్యారని, ప్రజలు కల్పించిన ఐదేళ్ల పాలన పూర్తికాకుండానే శాసనసభ రద్దు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ విమర్శించే హక్కు లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న రైతు ధర్నాకు నిరసనగా పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేసిన హామీల అమలు ఎక్కడ అని నినాదంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ వద్ద వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిఫలాన్ని ఆశించకుండా తెలంగాణను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పారని, సిగ్గు లేకుండా ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడంతో పాటు రైతులను, మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి బాలు, స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, గుడిపాటి నవీన్, రేగటి రవీందర్ రెడ్డి, ఇంద్ర కుమార్, గుండు నరేందర్, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ తెలిపేందుకే లీడర్షిప్ ఎన్నికలు

## శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కొనతం.సీతారాం రెడ్డి



**నేరేడుచర్ల,సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు విలువ తెలుసుకొని సరైన నాయకత్వం ఎన్నుకోవడం ద్వారా రాష్ట్రంను,దేశాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టవచ్చని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కొనతం. సీతారాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ ల ఎన్నిక కొరకు లీడర్షిప్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకత్వం అంటే హోదా కాదని అది ఒక బాధ్యత అని, తను సరైన దారిలో నడుస్తూ తన కింది వారిని కూడా సరైన దారిలో నడిపించడం, మార్గదర్శకత్వం వహించడం,ఒత్తిడిని జయించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, దూర దృష్టి కలిగి ఉండటం తదితర లక్షణాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. స్కూల్ హెడ్ బాయ్ గా పి.దీక్షిత్, సిహెచ్ సంతోష్,పి హిమసాయి, హెడ్ గర్ల్సగా ఎన్ లోహిత, కే.సుప్రియ వీ చంద్రిక లు, అలాగే డిప్యూటీ హెడ్ బాయ్ గా ఎన్ స్రవంత్, ఎం విష్ణు,జి మహేష్ లు,హెడ్ గర్ల్ గా ఎం ప్రవస్తి,జై తరుణి,కే మనస్విని లు పోటీ చేశారు.విద్యార్థులు తమ ఓటు హక్కును సమర్ధంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ ప్రజాపాలన సూపర్ హిట్

## మండల పార్టీ అధ్యక్షుడు, రేగటి రవి గౌడ్



**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వెయ్యి రోజుల పాలన సూపర్ హిట్ అయిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు, గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిన మరో పక్క ఆర్థిక సంక్షోభం ఉన్న సంక్షేమ పథకాలు ఆపలేదని అన్నారు, తుంగతుర్తి నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మండల సామేల్ ఆధ్వర్యంలో అన్ని రంగాలలో పురోగతి సాధిస్తూ విజయ పరంపర కొనసాగిస్తుందని అన్నారు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ఇప్పటికే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సామేల్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి బిఆర్ఎస్ నాయకులు ప్రజా పాలనను చూసి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగిరి మండల కమిటీ అధ్యక్షుడు సుంకరి జనార్ధన్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు ఎల్సోజు నరేష్, సర్పంచులు గుగులోతు స్వాతి భాస్కర్, గుగులోతు జ్యోతి రాము,జిల్లా నాయకులు మారగాని వెంకటయ్య, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు,పోలేపాక రామచంద్రు, అనూక్, రేగటి వెంకటేష్, పెండెం రామ్మూర్తి,దాసరి శ్రీను, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, తప్పట్ల శంకర్, మాచర్ల అనిల్ కాస్ట్రో, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, కొండ పరశురాం, భాష బోయిన వెంకన్న, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నేరేడుచర్ల సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ప్రగతి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రగతి విద్యాలయంలో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు ఈ కృష్ణాష్టమి కార్యక్రమంలో ప్రగతి విద్యార్థినీ విద్యార్థులు రాధాకృష్ణల వేషాదరణలో సందడి చేశారు. అనంతరం కృష్ణాష్టమి పండుగ లో భాగంగా ఉట్ల పండుగని విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారి కృష్ణులు పోటీ పడి మరి కొట్టే సన్నివేశం ఎంతో ఆసక్తి గా కొనసాగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొని సంతోషంతో ఆనందకేలీలతో గడిపారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని ప్రగతి విద్యాలయ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కొప్పుల రంగారెడ్డి మరియు కొప్పుల భాస్కర్ రెడ్డి సార్ ప్రారంభించి అధ్యాపక బృందం చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా పాల్గొని వారి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రగతి తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని వివిధ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి, ఆరు డిఎలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం పి ఆర్ సి 57 శాతం ఫిట్మెంట్ తో వెంటనే రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు నూతన పిఆర్సిని అమలు చేయాలని 6 డీఎలను వెంటనే ప్రకటించాలని మేనిఫెస్టోలో పొందుపరిచిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల శాఖ మండల అధ్యక్షులు కొమిరె సైదులు, మండల ప్రధాన కార్యదర్శి బొమ్ము రవి, మండల బాధ్యులు అంజయ్య, నవీన్, మానస, నరసింహ, వరలక్ష్మి, ప్రవల్లిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి, జనంసాక్షి**

# కాంగ్రెస్ ప్రజా పాలనకు 1000 రోజులు

## మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**తిరుమలగిరి (సాగర్), సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జటావత్ లాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజల ఆశయాలను నెరవేరుస్తూ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆంగోతు శ్రీను నాయక్, కన్వీనర్ గోపాల్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన ఫోరం జనరల్ సెక్రటరీ లైలా పరమేష్ నాయక్, స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ, సైదులు యాదవ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ కు సమస్యలను విన్నవించుకున్న ఆయిల్ పామ్ ఫార్మర్స్

బీబీనగర్ (జనంసాక్షి):
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని గురువారం ఆయిల్ ఫాం ఫార్మర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా, నీటి కొరతను అధిగమించేందుకు అవసరమైన ప్రతి ఆయిల్‌పామ్ రైతుకు ఉద్యానశాఖ ద్వారా ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి రాయితీ అందించాలని, ఆయిల్‌పామ్ రైతులకు సాగు ఖర్చులు తగ్గించి, వ్యవసాయ పనులను సులభతరం చేసేందుకు ఫార్మ్ మెకనైజేషన్ పథకం కింద ప్రభుత్వం అందించే రాయితీలను ఆయిల్‌పామ్ రైతులకు కూడా వర్తింపజేసి అందించాలని ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ కలెక్టరును కోరారు. అలాగే ఆయిల్‌పామ్ తోటల్లో కలుపు సమస్య తీవ్రంగా ఉందని,. కలుపు నివారణకు ఉపయోగించే స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్లు వంటి యంత్ర పరికరాలను ఆయిల్ పామ్ రైతులకు అందుబాటు లోకి తీసుకురావడంతో పాటు, వాటి కొనుగోలుపై ప్రభుత్వం ద్వారా 50% రాయితీ కల్పిం చాలి కలెక్టర్కు విన్నవించారు. రైతులందరికీ ఉద్యానశాఖ అధికారులు ఫార్మ్ మెకానైజేషన్ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాలు మరియు వాటిని పొందే విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, రైతులకు గెలల రవాణా సౌలభ్యం కల్పించేందుకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో మరో 2 కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యానశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ/సహాయం



ద్వారా అవసరమైన డ్రిప్ మెటీరియల్‌ను సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సహాయ కార్యదర్శి నల్లమాస వెంకటేశ్వర్లు, కోశాధికారి చీరిక అలివేలు, కార్యనిర్వాహక సభ్యులు వంగాల సత్యనారాయణ, సామ నర్సి రెడ్డి, దోడ యాది రెడ్డి పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**నూతనకల్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు మెంబర్ ఇరుగు మల్లేష్ గురువారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ చుడి లింగారెడ్డి మన్యం సైదులు ఏర్పుల కిరణ్ కనకటి లింగయ్య మన్యం రమేష్ సుధాకర్ మల్లేష్ ఉపేందర్ నగేష్ లింగయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**బీబీనగర్ (జనంసాక్షి):**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకార పూరిత ధోరణి మానుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీబీనగర్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన బైక్ ర్యాలీని నిర్వహించి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, బీబీనగర్ పి ఏ సి ఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇప్పటికైనా కేటీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. కేటీఆర్ విలాసమంతైన జీవితం గడుపుతున్నాడు అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ బుద్ధి మారాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లు పంజాల వెంకటేష్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు టంటం రఘు , యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ్ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివ, ఉప్పలంచి శ్రీకాంత్, గోపి నాయక్, తాళ్ల శ్రీనివాస్, బెండ ప్రవీణ్, నాగరాజు, రామకృష్ణ రెడ్డి, ఎండీ మోహిన్, కాసుల మహేష్, కాసుల సాయి, కట్ట వినోద్, సుదర్శన్, శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి పాలన ఏలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎంపీపీ కరీం పాషా

### సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకే అందుతున్నాయి..




**కనగల్లు సెప్టెంబర్ (జనంసాక్షి)**
ఎన్నికల సమయంలో 420 హామీలతో గ్యారంటీ కార్డు చూపి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసి పాలన ఏలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెను దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎంపీపీ కరీం పాషా పేర్కొన్నారు .1000 రోజుల పాలనను నిరసిస్తూగురువారము తాసిల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీం పాషా హాజరై మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మాయమైందని, ఆడపిల్లల పెండ్లికి ఇస్తానన్న తులం బంగారం ఊసే లేదని, రుణమాఫీ పథకానికి రూపం లేదని, బోనస్ బొక్క బోర్ల పడ్డదని రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని తెలియజేశారు. శాఖలపై అవగాహన లేని మంత్రులతో ప్రభుత్వాన్ని ఏలుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనేకూలిపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. నీ సహచర మంత్రుల భూ కబ్జాలు చేసి దోచుకొని దాచుకుంటున్నారని ఇలాంటి దాస్తికమైన పాలను చూసి ప్రజలు భయపడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చెందే విధంగా అధికారులను గుప్పెట్లో పెట్టుకొని పాలన చేస్తున్నారని రెండేళ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని ఇప్పుడు మా కార్యకర్తలను ఎవరైతే ఇబ్బందులు పెడుతున్నారో గుర్తుపెట్టుకుని వారి లెక్కలను తేలుస్తామని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ గ్యారంటీ బాకీ కార్డు పై డిప్యూటీ తాసిల్దార్ ఎన్ పార్వతమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కా రింగు జానయ్య గౌడ్, ఊరే లింగయ్య, కట్టబోయిన సైదయ్య, పులకరం అండాలు వెంకటేశం, ఎన్ ముత్తయ్య, కనగల్లు, జి యడవల్లి సొసైటీ చైర్మన్లు వంగాల సహదేవ రెడ్డి, దొ టీ శ్రీనివాస్,బి ఆర్ఎస్ జిల్లా నాయకులు గోని రవీందర్రావు, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, హనుమంతు నాయక్, జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, బోయపల్లి జానయ్య గౌడ్ కడారి కృష్ణయ్య, బైర గోని వెకన్న గౌడ్, బండమీది రాము, పగిళ్ల యాదయ్య, సతీష్, ఎర్ర మాద వెంకటరెడ్డి, జిను కుంట్ల అంజయ్య, కొమ్మ గోని పాపయ్య, మర్రి రేణుక, నల్ల బో తు యాదగిరి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, పాలకూరి సైదులు, డి యాదగిరి,దుబ్బ నాగరాజు, బుర్రి శ్రీమన్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజా పతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీ

**నేరేడుచర్ల సెప్టెంబర్ 03 ( జనంసాక్షి) :**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం "క్లీన్ ఇండియా - స్వచ్ఛ భారత్" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, "పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత"అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రత,సామాజిక బాధ్యత మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ,సునీత,నరసింహ చారి, గణేశ్ , వీరేష్, పాల్గొన్నారు.

# పాఠశాలలు పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం లో పాటు పడాలి

## మండల విద్యాశాఖ అధికారి, లింగయ్య



తుంగతుర్తి సెప్టెంబర్ 3(జనంసాక్షి)
పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పాఠశాల స్థాయిలోనే కృషి జరగవలసిన అవసరం ఉందని తుంగతుర్తి మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. గురువారం వెలుగుపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ సారస్వత పరిషత్ మరియు శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యంతో ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన సృజనాత్మక సాహిత్య కార్యశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి ఉషారాణి అధ్యక్షతన పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు శీల అవిలేను సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలందరిలోనూ అనంతమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని వాటిని వెలికి తీసే ప్రయత్నం ఉపాధ్యాయులు చేయాలన్నారు. ఈ కార్యశాలలో ప్రముఖ సాహితీవేత్తలు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య పిల్లలకు బాలల కథా రచనలో మెలకువలను నేర్పించారు. బాలల కథా, వస్తువు, పాత్రలు,శిల్పము, నేపథ్యం, ముగింపు వంటి అంశాలు ఎలా నిర్వహించాలో ఉదాహరణలతో చక్కగా వివరించారు. ప్రముఖ బాలసాహితీవేత్త ముక్కామల జానకిరామ్ ఈ కార్యశాలను ఉద్దేశించి మాట్లాడారు. వెలుగు పల్లి విద్యార్థుల కథా రచన అభినందించదగింది అన్నారు. సమన్వయకర్త శీల అవిలేను కార్యక్రమ నిర్వహణకు సహకరించి ప్రశంసా పత్రాలు పుస్తకాలు పంపించిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి డాక్టర్ జుర్రు చెన్నయ్య, గరిపల్లి అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 80 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు గొడితాల వెంకటేశ్వర్లు పబ్బతి వెంకటేశ్వర్లు, డా. యర్ర హరికిషన్, ఆలకుంట్ల లింగయ్య,ఏబెల్ శశి పాఠశాల ఉపాధ్యాయ బృందం అబ్బయ్య , ఎలిజబెత్, కల్పన, షాహిదా బేగం, నాగయ్య, యాదయ్య, మహబూబ్ అలీ, సిఆర్పి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

◆శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులు
◆పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తాయి
◆మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గురువారం నాడు ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, గొల్లభామల వేషధారణలో సందడి చేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణాష్టమి విశిష్టతను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీ నివాసులు మాట్లాడుతూ తెలంగాణ పండు గల విశిష్టతను విద్యార్థులకు తెలియ జేయడంతోపాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరా లకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ఆధ్యాత్మిక, సాం స్కృతిక విలువలను ప్రతి ఒక్కరు భావితరాలకు అందించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎస్పిఆర్ హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎస్పిఆర్ హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, పౌరాణిక పాత్రల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన భక్తిగీతాలు, నృత్యాలు, ప్రసంగాలు సంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ సునీత రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి శ్రీకృష్ణుని బోధనలను ఆదర్శంగా తీసుకొని సత్యం, ధైర్యం, క్రమశిక్షణ, స్నేహభావం ధర్మమార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సతీష్, విప్లవ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ చాంపియన్స్‌లో కన్నుల పండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గుర్రంపోడు సెప్టెంబర్ 03 (జనంసాక్షి) శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుర్రంపోడులోని లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో ముందస్తు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నికృష్ణుల వేషధారణలో వచ్చిన చిన్నారులు తమ ముద్దుముద్దు చేష్టలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్లు కొట్టి ఉత్సాహంగా సందడి చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పేలా విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారుల నృత్యాలు, ఆటపాటలు, కృష్ణుడి లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇన్‌చార్జి కదారి స్వామి, విజయ్‌తో పాటు ఉపాధ్యాయులు బందారు ఉపేందర్, రాజు, సుమన్, పరిమళ, చంద్రకళ, అఖిల, షబానా, శిల్ప, సుబ్బి, సోనాలి, తపస్విని, లోరా, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా ప్రతిభకు వేదిక

### మండల స్థాయి ఎస్‌జీఎఫ్ 2026 క్రీడల సన్నాహక సమావేశం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 3 (జనం సాక్షి): మండల స్థాయి ఎస్‌జిఎఫ్ 2026 క్రీడల సన్నాహక సమావేశం గురువారం ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి పి. ప్రభాకర్ అధ్యక్షతన, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి టి. ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్ 14, అండర్ 17 బాల, బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో సెలెక్షన్ల నిర్వహణపై చర్చించారు. అండర్ 14కు 01.01.2013 తర్వాత, అండర్ 17కు 01.01.2010 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు బోనఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు. బాలికల సెలెక్షన్లు సెప్టెంబర్ 8న, బాలుర సెలెక్షన్లు సెప్టెంబర్ 9న పోచంపల్లి బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఎంఈఓ పి. ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో పీడీలు ఎన్. వెంకట్ రామిరెడ్డి, బి. శ్రీనివాసులు, టి. ఉపేందర్, ఎండి. ఇమ్రాన్, బి. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 3(జనంసాక్షి): నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉట్టిపడేలా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కురుక్షేత్ర యుద్ధభూమిలో అర్జునుడికి శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత బోధనలు మానవ జీవితానికి దిశానిర్దేశం చేస్తాయని. ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలనే ఫలితం లభిస్తుందని తెలిపారు. పండుగలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ మరియు ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో కాంగ్రెస్ బైక్ ర్యాలీ

మేళ్లచెరువు జనం సాక్షి
మేళ్లచెరువు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ బైక్ ర్యాలీకి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాకునూరి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలన అద్భుతంగా ఉందని కొనియాడారు. ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతిపక్షంలోకి రాగానే ప్రజలు గుర్తుకొచ్చారా కేటీఆర్

### జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోల్డ్ జగాల్ రెడ్డి..

### ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజల రాజ్యం



కనగల్లు సెప్టెంబర్ 3 (జనంసాక్షి) బి ఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చి దొరల పరిపాలనలో గడీల పాలన చేసి ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన కేటీఆర్ ప్రతిపక్షంలోకి రాగానే ప్రజలు, రైతులు గుర్తుకొచ్చారా అని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్యారంటీ కార్డులను పట్టుకొని బి ఆర్ఎస్ నాయకులునిరసనలు ధర్నాలంటూ రోడ్లపైకి రావడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమంబిఅభివృద్ధి రెండు చక్రాలపై పరిపాలనను ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. మీ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు అయిన ఇచ్చారా, పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చారా, పేదల సంక్షేమం కోసం ఏం చేశా రో చెప్పాలని టిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉండి ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని కెసిఆర్ ఇప్పటివరకు కోటి రూపాయల పైలుకు వేతనం వృధాగా పొంది ఫామ్ హౌస్కే పరిమితమైరేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుభిక్షమైన పాలన చేస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నావని నీ దొరల అహంకారాన్ని తగ్గించుకోవాలని హితవు పలికారు. త్రాగునీటి అవసరాలకే కాకుండా రైతుల సంక్షేమాన్ని గుర్తించి ఏఎంఆర్ పి నుంచి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా సాగునీటిని విడుదల చేసి నియోజకవర్గం లోని నల్లగొండ, కనగల్లు, తిప్పర్తి, మాడుగుల పెల్లి తో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గ రైతాంగానికి కూడా మేలు జరిగే విధంగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల తో బహుళ ప్రయోజనాలు

### ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(జనం సాక్షి)



స్మార్ట్ రేషన్ కార్డులతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు, గురువారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాపు కార్యాలయంలో పలు మండలాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కార్డులపై క్యూ ఆర్ కోడు ఉంటుందని దానిని స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు, వీటి ద్వారా రేషన్ పొందడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇది గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని అన్నారు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలను పేదలకు అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా భూములు పట్టాలు గాక అష్ట కష్టాలు పడ్డ మద్దిరాల, నూతనకల్ మండలాల రైతులకు ప్రజాప్రభుత్వంలో పట్టాలిప్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది, నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి , నూతనకల్ సింగిల్ విండో చైర్మన్ లు గుడిపాటి సైదులు, నాగం జయసుధ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, నాగారం, తిరుమలగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి, పచ్చిపాల వెంకన్న, కట్ట మల్లారెడ్డి, వెంకట బిక్షం, సుంకరి జనార్దన్, తుంగతుర్తి తహసిల్దార్ దయానందంతో పాటు వివిధ మండలాల ఎమ్మార్వోలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం..!



◆రైతు రుణమాఫీ వందశాతం జరిగిందంటే ముక్కు నేలకు రాస్తా..
◆రైతుబంధు నిధులను నిలిపివేయడం నిజం కాదా..?
◆వ్యవసాయానికి 24 గంటలు కరెంటు అందడం లేదు..
◆యూరియాను కూడా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం
◆తెలంగాణలో మళ్లీ అధికారంలో వచ్చేది బీఆర్ఎస్సే..
◆మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు..
◆రఘునాథపాలెం మండలం కోయచలకలో ఆందోళన..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 03(జనంసాక్షి)**
'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైంది ... కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం' అని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన తీరును నిరసిస్తూ గురువారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో రైతులతో కలిసి భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. జిల్లాలోని ఏ గ్రామంలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే, తాను ముక్కు నేలకు రాయడానికి సిద్ధమని వ్యాఖ్యానించారు. నిరూపించే దమ్ము వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఉందా అని సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ రూ. 2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేస్తామని వంద రోజులోపే అమలు చేస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక బడ్జెట్ కోతలు పెడుతూ కేవలం అరకొరగా మాత్రమే రుణమాఫీ పూర్తి చేశారని పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా మెజారిటీ రైతులకు రుణమాఫీ కాలేదని, దీనిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**రైతు బంధు నిధులకు కోత..!**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏటా ఎకరానికి రూ. పది వేల చొప్పున క్రమం తప్పకుండా 'రైతు బంధు అందించామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు నిధులను నిలిచివేసిందని విమర్శించారు. రైతులకు ఏటా రూ. పదిహేను వేలు ఇస్తామన్న హామీని పక్కన బెట్టిందని మండిపడ్డారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఒక్క రూపాయి కూడా అందించలేదన్నారు. అదేవిధంగా కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేకుండా చూస్తే, నేడు కాంగ్రెస్ సర్కారు సకాలం లో యూరియాను కూడా సరఫరా చేయలేకపోతుందని ఎద్దేవా చేశారు. రైతులు యూరియా కోసం యాప్‌లలో బుకింగ్స్, క్యూ లైన్లు, చెప్పులు లైన్లో పెట్టే పాత రోజులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**వ్యవసాయానికి కరెంటు సరఫరా తగ్గింది..!**

**తెలంగాణ లో గత బి ఆర్ స్ ప్రభుత్వం** వ్యవసాయాన్ని పండగలా మార్చిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కారు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వలేకపోతోందని ధ్వజమెత్తారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని, తెలంగాణ సుభిక్షంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కురాకుల నాగభూషణం, గుండాల కృష్ణ, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, అజ్మీర వీరు నాయక్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలోకి పలు కుటుంబాలు

◆ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం, కొట్టాలగడ్డ తండాలో భారీగా చేరికలు
◆కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక
◆ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలి
◆దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామ పరిధిలోని కొట్టాలగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని,తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు కూడా లేకపోయేవారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.

**-ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బాలు నాయక్**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ కొట్టాలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.
అందరూ ఐక్యతతో, సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.

**-కాంగ్రెస్‌లో చేరిన పలు కుటుంబాల ప్రతినిధులు**

జాటావత్ మోహన్, కత్తుల రవీందర్, కత్తుల అరుణ, జటావత్ రేణుక, జటావత్ శ్రీరామ్, జటావత్ లలిత, జటావత్ బాబురావు, జటావత్ చిట్టి, జటావత్ రాము, జటావత్ సింధు, జటావత్ జై రామ్, జటావత్ రోజా, తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి,నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బిక్కు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నాయిల ఉమామహేశ్వర్,శివర్ల శ్రీనయ్య,సుక్కు నాయక్, గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అద్భుతం..!

◆డిసిసి అధ్యక్షుడు మోతి సత్యనారాయణ గౌడ్
◆ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పనితీరు అద్భుతం అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు కలిసి ప్రజలకు ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును వివరించాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా వెయ్యి రోజుల అద్భుతపాలనపై ప్రచారం చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ ఏక గ్రీవంగా తీర్మానించారు. అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గత పది సంవత్సరాల దుర్మార్గ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులు ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులు తమ ప్రభుత్వ పాలనపై నిరసనలు వ్యక్తం చేయటం అతి పెద్ద విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టాభి, తూములూరి లక్ష్మీ నరసింహారావు కిలారు అనిల్ కుమార్, పుచ్చకాయల సోమిరెడ్డి, కాపా సుధాకర్,ప్రభావతి రెడ్డి, రామ సహాయం హరిత రెడ్డి, దామా స్వరూప, మూడుముంతల గంగరాజు యాదవ్, రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ,బచ్చలకూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,కల్వకుంట్ల గోపాల్,బాణాల లక్ష్మణ్, ఏలూరి శ్రీనివాస్, పమ్మి అశోక్,మస్తాన్, బెజ్జం గంగాధర్,ప్రతిభా రెడ్డి,మద్దినేని రమేష్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ శేషగిరి తదితరణాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా..

ఆత్మకూర్(ఎం) జనంసాక్షి సెప్టెంబర్ (03)



మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రైతు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో గెలిచి గతంలో రైతులకు ఇచ్చే విద్యుత్ లో సమయం తగ్గించటమే కాకుండా ఇప్పుడు సరఫరా చేస్తున్న విద్యుత్ లో నాణ్యత లేకపోవటం నిజంగా సిగ్గుచేటు అని,త్రి ఫేస్ విద్యుత్ లో నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకపోవటం వలన మోటార్ల పైన భారంపడి మోటర్లు కాలిపోతున్నాయి అని,ఒక పక్క ఎల్నినో ప్రభావం మరో పక్క ప్రభుత్వం నాణ్యత లేని విద్యుత్ వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శనిలా వచ్చింది అని ఇప్పటికైనా మొద్దు నిద్రా లేచి ప్రభుత్వం విద్యుత్ విషయంలో చర్యలు తీసుకోవాలి అని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు తీవ్రం చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, పట్టణ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి,మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్,మామిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు కోరే బిక్షపతి,లగ్గాని రమేష్, బూడిద రాములు,కొల సత్తయ్య గౌడ్,మండల నాయకులు గడ్డం దశరథ గౌడ్,కాలే మల్లేష్,పుట్ట నర్సిరెడ్డి,యాస అంజిరెడ్డి, సోమరాజు, నాతి రాజు,నాతి స్వామి,గజ్జెల్లి శంకర్,కావటి స్వామి,నాగుల రాజు,చిక్కిరి రవి, యాట మధు,లోడి మధు యువజన విద్యార్థి నాయకులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా.. అభివృద్ధిలో ముందంజగా శ్రీనన్న

**పాలేరు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం.. మృతుల కుటుంబాలకు పెద్దదిక్కుగా పొంగులేటి**

**బాధిత కుటుంబాలకు భరోసా.. రూ.5.20 లక్షల ఆర్థిక చేయూత**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 3 (జనంసాక్షి)

పాలేరు నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు సాగు తున్నారు. ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీ నగర్ తండా, పిండిప్రోలు, తేట్టెలపాడు, కేశవా పురం, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, పడమటి తండా (రావిచెట్టు తండా), చంద్రు తండా, గోల్ తండా (జింకలగూడెం), దమ్మాయిగూడెం, మేడిదపల్లి, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాథపాలెం, కాకర వాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బీరోలు, తాళ్లచెరువు, ఎర్రగడ్డ, కొక్కిరేణి తదితర గ్రామాలకు చెందిన 52 మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.5.20 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ఈ సహాయం కొంతమేర భరోసాగా నిలిచింది. ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవా కార్యక్రమా లను కొనసాగించడం ద్వారా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ప్రజాదరణను మరింత పెంచుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలకు భరోసానిరుపేద కుటుంబా లకు సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నియోజకవర్గంలో ప్రాధాన్యత లభిస్తోంది. అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియకు సహకారం అంది స్తూ సొంతింటి భరోసా కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనులతో గ్రామాల రూపురేఖల్లో మార్పు పాలేరు నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు వంటి వివిధ రంగాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదు పాయాలను మెరుగుపరచడంతో పాటు పెండింగ్ సమస్యల పరిష్కారంపై కూడా దృష్టి సారిస్తున్నారు. ఒకవైపు ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు సొంతింటి భరోసా, మరోవైపు అభివృద్ధి పనులతో గ్రామాల మౌలిక వసతుల బలోపేతం, ఇంకోవైపు ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవా కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పట్ల పాలేరు నియోజకవర్గంలో ప్రజల్లో ఆదరణ కొనసాగుతోంది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి ఉన్నం రాజశేఖర్ సర్పంచ్ లు కర్నాటి రాజేంద్రప్రసాద్ ధరావత్ సుజాత నరసింహారావు బోడ విజయ చంద్రు మోర అనిల్ రెడ్డి కొప్పుల రాంరెడ్డి ఓర వెంకటేశ్వర్లు సునావత్ సమ్మక్క అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ కట్టూరి శ్రీనివాస్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య చీమ లక్ష్మయ్య గోళ్ళ లింగయ్య అజ్మీర బాలాజీ బానోత్ అనిల్ కుమార్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి**



నేరేడుచర్ల సెప్టెంబర్ 03 ( జనంసాక్షి) :

క్రీడలు విద్యార్థుల్లో శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రమశిక్షణ పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలుర అండర్ 17 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు.విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మున్సిపల్ కౌన్సిలర్స్ ఇంజమూరి శ్రీకాంత్, అబ్దుల్ కలీం, ఎస్ఎఫ్ జి సెక్రెటరీ, దాసరి ఏసుపాదం, వివిధ పాఠశాల పిడిలు, యాదగిరి, అశోక్, శ్రీనివాస్,భాస్కర్, విజయ్, ప్రియదర్శిని,అనుష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

నూతనకల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)



మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలతో పాటు నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని,గోపికల వేషధారణలు వేసి ప్రదర్శించి చూపరులను అలరింపజేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు, కోలాటాలు,ఉట్లు కొట్టే కార్యక్రమములు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన పెంపొందింప చేయడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులకు శ్రీ కృష్ణాష్టమి ప్రత్యేకతను, విశేషతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, నాగార్జున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కాదు-రైతుల కష్టాల పాలన

**◆కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి పెద్దపీట ◆ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు**

**◆రైతు సదస్సులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేష్‌రెడ్డి**



టేకులపల్లి, సెప్టెంబర్ 3(జనంసాక్షి):

కాంగ్రెస్ ప్రజా పాలన కాదు- రైతుల కష్టాల పాలనని, ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా టేకులపల్లిలో బుధవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతులకు అండగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లిందని ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ రైతాంగ సమస్యల పరిష్కారానికి అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం యూరియా కూడా సక్రమంగా అందించలేకపోతోందని, పండించిన పంటను విక్రయించుకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, దిండిగాల రాజేందర్, భూక్య దళిసింగ నాయక్, బోడ బాలు నాయక్, స్థానిక ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



## కేటీఆర్ సభకు భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

హాలియా జనం సాక్షి సెప్టెంబర్ 3

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కలవకుంట్ల తారక రామారావు మిర్యాలగూడ రైతులు ధర్నాకు విచ్చేయుచున్న సందర్భంగా. నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో 3000 మంది కార్యకర్తలు భారీ ర్యాలీతో మిర్యాలగూడ తరలి వెళ్లారు





## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చె విటి వెంకన్న యాదవ్ బావ కోడూరు సర్పంచ్ వల్లపు అవిలమ్మ భర్త వల్లపు సోమయ్య ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గురువారం చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి సోమయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి సర్పంచ్ కుటుంబకులను పరామర్శించారు. నివాళు లు అర్పించిన వారిలో డీసీసీ కార్యదర్శి ఇందుర్తి వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి,దాసరి సోమయ్య, జీడీ వీరస్వామి,బొర్ర వేంకన్న,పేర్ల గిరి,పాలెల్లి సురేష్,ఏ ఎం సి డైరెక్టర్ జెలేందర్,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం



**మాడుగులపల్లి, సెప్టెంబర్ 3 (జనం సాక్షి ):**
మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న రైతు ధర్నా కార్యక్రమానికి విచ్చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్)కి గురువారం మాడుగులపల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు ?మండల కేంద్రానికి చేరుకున్న కెటిఆర్‌ను బిఆర్ఎస్ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కార్యకర్తలు కెటిఆర్ అనుకూల, పార్టీ మద్దతు నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు రైతుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం మిర్యాలగూడలో చేపట్టిన ధర్నాకు కెటిఆర్ హాజరవుతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు విభాగం ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి, బోనాల పండుగలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 3 ( జనంసాక్షి):**
చిట్యాల మున్సిపాలిటీ లోని కృష్ణాష్టమి, బోనాల పండుగల సందర్భంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.పండుగలు రెండు మూడు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో మంచినీటి సమస్య, విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలను ఆనందంగా జరుపుకునేలా మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శీను, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాస శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జయరావు రామకృష్ణ, సీనియర్ నాయకుడు కంచర్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అర్వపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి అయిన సందర్భంగా అర్వపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ప్రజాపాలనకే ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, మాజీ జడ్పీ టీసి కె. అవిలయ్య, జైభీమ్ కో-ఆర్డినేటర్ జీడీ వీరస్వామి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏ ఎం సీ డైరెక్టర్లు బైరబోయిన సైదులు, జెలందర్, సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్, సాయిని మనోహర్, నర్సింగ కృష్ణమూర్తి,వెంకటేష్,మహేష్,నర్సింగ వెంకటేశ్వర్లు, సైదులు,సత్యం, మధు,బన్నీ,చిరంజీవి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహాలకు జలాభిషేకం



**చిలుకూరు,సెప్టెంబర్ 03(జనంసాక్షి):**
మండలంలోని నారాయణపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహాల వద్ద భక్తి శ్రద్ధలతో జలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి జలబిందెలతో నీటిని తీసుకొచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారిని ప్రార్థించారు. మహిళలు జలబిందెలతో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఆచార్యులగూడెంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**చిలుకూరు, సెప్టెంబర్ 03(జనంసాక్షి):**
మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







## రైతుల సమస్యలు పరిష్కరించాలి

### కాంగ్రెస్ పై బిఆర్ఎస్ ధ్వజం

**వలిగొండ, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కేటీఆర్ పిలుపు మేరకు వలిగొండలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రైతుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.13 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతకు 40 బారికేడ్లు

### రూ.8 లక్షలతో వెల్మంకి శంకర్‌రావు విరాళం



**చింతపల్లి, సెప్టెంబర్ 03(జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత కోసం వెల్మంకి ఫుడ్స్ అధినేత వెల్మంకి శంకర్‌రావు రూ.8 లక్షల సొంత నిధులతో 40 రోడ్డు భద్రత బారికేడ్లను పోలీస్ శాఖకు అందజేశారు. చింతపల్లి మండలం తీదేడు గేటు వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బారికేడ్లను పోలీసులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఎంతో ఉపయోగ కరమని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజా భద్రత కోసం ముందుకొచ్చిన శంకర్‌రావు ను అభినందించారు. భవిష్యత్‌లో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా సహకరిస్తానని శంకర్‌రావు తెలిపారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు నవీన్‌కుమార్, వెంకటరెడ్డి, ఎస్ఐ రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా కన్వీనర్‌గా - బట్టు ఠాకూర్ నాయక్

**చిలుకూరు,సెప్టెంబర్ 03 (జనంసాక్షి):**


భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు సంక్రు నాయక్ ఆధ్వర్యంలో చిలుకూరు మండలం జానకీనగర్ గ్రామానికి చెందిన బట్టు ఠాకూర్ నాయక్‌ను బీజేపీ సూర్యాపేట జిల్లా గిరిజన మోర్చా పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా బట్టు ఠాకూర్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన శ్రమను గుర్తించి అప్పగించిన బాధ్యతను పార్టీ పిలుపు మేరకు సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. బట్టు ఠాకూర్ నాయక్‌కు పదవి లభించడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జానకీనగర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మోత్కూరులో రూ.2 కోట్లతో ఫైర్‌స్టేషన్ నిర్మాణం

## ఆత్మకూరు, గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మండలాల ప్రజలకు ప్రయోజనం: ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
మోత్కూరులో నిర్మించనున్న ఫైర్‌స్టేషన్ ఆత్మకూరు, గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రూ. 2 కోట్లతో నిర్మించనున్న ఫైర్‌స్టేషన్ భవనానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తుంగతుర్తి నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉందని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో అగ్నిమాపక సేవలు సత్వరమే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మోత్కూరు వాణిజ్య కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర ఘటనలు చోటుచేసుకున్నప్పుడు ఫైర్ సిబ్బంది త్వరగా సంఘటనా స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మోత్కూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుతో చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించామని, అక్కడ కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరినట్లు వెల్లడించారు. ప్రజల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య, మున్సిపల్ కమిషనర్ జి. నరసయ్య, జిల్లా ఫైర్ అధికారి మధుసూదన్‌రావు, మోత్కూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ భీముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముందల విమల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మోత్కూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య, ఘనగాని శైలజ, సీనియర్ నాయకులు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, బద్దం నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# హుజూర్‌నగర్‌లో పోలీసుల అవగాహన సదస్సు

**-ముత్యాలమ్మ జాతర నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-అసాంఘిక శక్తులు, గంజాయి ముఠాలకు గట్టి హెచ్చరిక**
**-శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు : సీఐ చరమంద రాజు**

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :**
పట్టణంలో ముత్యాలమ్మ పండుగ (జాతర)ను పురస్కరించుకుని పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను కాపాడటమే ధ్యేయంగా హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) చరమంద రాజు, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) నరేష్ ఆధ్వర్యంలో ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా గురువారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీఐ చరమంద రాజు మాట్లాడుతూ పాత నేరస్థులు, గంజాయి సేవించేవారు, ఘర్షణలకు దిగే ఆకతాయిలు, అసాంఘిక శక్తులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు. పండుగ రోజుల్లో ప్రజలందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తి, వస్తువు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముత్యాలమ్మ జాతర ఎటువంటి అవాంతరాలు లేకుండా, అత్యంత వైభవంగా, ప్రశాంతంగా ముగిసేందుకు భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు స్పష్టం చేశారు.



# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన

**వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనపై బీఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం**

**రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

సూర్యాపేట(జనంసాక్షి):
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనపై బీఆర్ఎస్ నిరసనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రెండు లక్షల వరకు రుణమాఫీ,ఉచిత విద్యుత్, రైతు సంక్షేమానికి 1.72 లక్షల కోట్లు ఖర్చు చేసినందుకు ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు.మహాలక్ష్మి పథకం ద్వారా రూ .12167 కోట్ల బస్సు చార్జీలు ఆదా కల్పించామని, గృహ జ్యోతి పథకం కింద 53 లక్షల పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని, 43 లక్షల కుటుంబాలకు 500 కే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, మహిళా సంఘాలకు 60487 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి 1900ల కోట్ల వడ్డీ రాయితీ కల్పించామన్నారు. తొలి విడుతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు.గ్రేటర్ సిటీలో ఇందిరమ్మ టవర్స్, లక్షమందికి ఇందిరమ్మ ఇండ్లు కల్పించామని గుర్తు చేశారు. 72వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు మరో 7437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ కల్పించామని, 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందించడంతో పాటు 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. 2.25 లక్షల మందికి పెన్షన్లు, 22 లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.720 కోట్లతో అల్పాహారం పోషకాహారం అందిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 518180 మంది నిరుపేద రోగులకు 2527 కోట్లు సాయం అందించామని, రిటైర్డ్ ఉద్యోగులకు వంద రోజుల్లో 6000 కోట్ల బకాయిలు చెల్లించామని, 2025-26లో ఐటి ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు, 12.14 లక్షల ప్రత్యేక ఐటీ ఉద్యోగాలు కల్పించడంతో పాటు హైదరాబాదులో 355 గ్లోబల్ క్యాప్టబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు ఈ ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,నాయకులు బైరబోయిన శ్రీనివాస్, పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**గుర్రంపోడులో ఘనంగా కాంగ్రెస్ 'ప్రజా పాలన'**

# 1000 రోజుల ఉత్సవాలు

**అమరుల ఆశయ సాధనే ధ్యేయంగా పాలన: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్ము శ్రీనివాస్**

**గుర్రంపోడు, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాయి. గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ నేతృత్వంలో మండల కేంద్రంలో గురువారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ, విజయోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నరసింహారావు, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి, చనమల్ల యాదవ రెడ్డి, జాల చిన్న సత్తయ్య, కుప్ప అమరేందర్, మేడి వెంకన్న, కన్నెబోయిన సత్తయ్య, వెలుగు యాదయ్య, వెలుగు రవి, కొత్ర రమేష్,శివర్ల శేఖర్,నాగమణి, సర్పంచ్ లు గంగలి కృష్ణ, మారపాక నరేందర్, బైరెడ్డి సత్యనారాయణ, నరసింహారెడ్డి,దాసరి ముత్తమ్మ సైదులు, కామిశెట్టిరవి, పంగ కలమ్మ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో మహిళ అనుమానాస్పద మృతి.. కేసు నమోదు

**చిలుకూరు, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):**



చిలుకూరు గ్రామంలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గ్రామానికి చెందిన మంద భాగ్యలక్ష్మి (35) బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు గుర్తించి చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఎస్సై మోహన్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పల రంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్‌బాబు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**సేంద్రియ సాగుతో భూసార పరిరక్షణ, తక్కువ పెట్టుబడి**

**సన్న వరి బోనస్ దరఖాస్తు గడువు ఈనెల 10 వరకు పెంపు**

**డిజిటల్ పంట సర్వేకు సహకరించాలి: జగదీశ్ రెడ్డి**

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 3 ( జనంసాక్షి):**



సేంద్రియ వ్యవసాయంతో భూసారాన్ని పరిరక్షించుకోవడంతో పాటు సాగు ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు మాడ్గులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆత్మ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. జగదీశ్ రెడ్డి, కంపసాగర్ పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త వి. శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి ఎం. శివరాం కుమార్ మాట్లాడారు రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా జీవామృతం, కషాయాలు వంటి స్వదేశీ పద్ధతులను పాటించాలని కోరారు తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సాధించడమే సేంద్రియ సాగు ముఖ్య లక్ష్యమని వివరించారు.

**రూ. 500 సన్న వరి బోనస్ గడువు పెంపు**

వానకాలంలో సన్న వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అందించే క్వింటాలుకు ?500 అదనపు ప్రోత్సాహకం (బోనస్) దరఖాస్తు గడువును ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఏడీఏ జగదీశ్ రెడ్డి తెలిపారు ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న వరి వంగడాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు, సదరు ఎరువుల దుకాణంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు సొంతంగా విత్తనాలు సాగు చేసిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు అలాగే మండలంలో జరుగుతున్న డిజిటల్ పంట సర్వేకు రైతులందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, ఏఈఓలు నితిన్, పార్వతి, సంతోష్, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10 రోజుల్లో నీటి విడుదల షెడ్యూల్ ఇవ్వాలి

## లేకుంటే పాదయాత్ర చేపడతా : కేటీఆర్





**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 3,(జనం సాక్షి):** రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో నిర్వహించిన రైతు మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధర్నా చేస్తామని ప్రకటించగానే ప్రభుత్వానికి చలి జ్వరం వచ్చిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని, సాగర్ ఆయకట్టు కళకళలాడేదని గుర్తుచేశారు. ప్రస్తుతం సాగర్ ఆయకట్టులో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కిందని విమర్శించారు. నాగార్జునసాగర్‌లో సరిపడా నీరు ఉన్నప్పటికీ ఆయకట్టుకు నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సీజన్‌లో సుమారు 180 టీఎంసీల నీటి లభ్యత ఉందని, జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు నీరు అందడం లేదని అన్నారు. సెప్టెంబర్ 14లోపు సాగర్ ఆయకట్టుకు నీటి విడుదలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం 10 రోజుల్లో స్పష్టమైన షెడ్యూల్ ఇవ్వకపోతే కోదాడ నుంచి హాలియా వరకు తానే పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. సాగర్‌లో నీళ్లు లేవని మంత్రులు చెబుతున్నారని, మంత్రులు సాగర్‌లోకి దూకితే నీళ్లున్నాయో లేదో తెలుస్తుందని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సాగర్ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్నాయని ఆరోపించారు. వెలిగొండ ద్వారా 52 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తోందని అన్నారు. సీఎం, మంత్రులు ఆంధ్రకు గులాములై అమ్ముడుపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రైతులకు నీళ్లు అందించి పంటలను కాపాడాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. లక్షలాది మంది రైతులతో పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కెనడా బంగారం పేరుతో రూ.6.20 లక్షలకు టోకరా!

- ◆తక్కువ ధరకే బంగారం తెప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు
- ◆ఫోన్ స్విచ్ఛాఫ్.. మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు




**మర్రిగూడ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** కెనడా నుంచి తక్కువ ధరకు బంగారం తెప్పిస్తానని నమ్మించి శివన్నగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి రూ.6.20 లక్షలు తీసుకున్న ఘటన మర్రిగూడ మండలంలో వెలుగుచూసింది. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల ప్రకారం.. శివన్నగూడెం గ్రామానికి చెందిన జంగిలి వెంకటేష్(24) గత ఐదేళ్లుగా హైదరాబాద్‌లోని బీఎన్ రెడ్డినగర్‌లో టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో తన పక్కనే అద్దెకు ఉంటున్న మాచర్ల వెంకటేష్ (28), మందపాక గ్రామం, తణుకు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో పరిచయం ఏర్పడింది. సుమారు మూడు నెలల పరిచయం తర్వాత మాచర్ల వెంకటేష్ కెనడా నుంచి తక్కువ ధరకు బంగారం తెప్పిస్తానని జంగిలి వెంకటేష్‌ను నమ్మించినట్లు తెలుస్తుంది. గతంలో కూడా బంగారం తెప్పించినట్లు చెబుతూ ఫొటోలు, వీడియోలు చూపించినట్లు తెలిపారు. అతడి మాటలను నమ్మిన జంగిలి వెంకటేష్ జూన్ 26 నుంచి పలు దఫాలుగా మొత్తం రూ.6,20,000 చెల్లించినట్లు ఈఎఫ్‌ఐలో పేర్కొన్నారు. అయితే డబ్బులు తీసుకున్న అనంతరం బంగారం రేపు, మాపు వస్తుందని చెబుతూ కాలయాపన చేసినట్లు తెలిపారు. ఆగస్టు 28 నుంచి మాచర్ల వెంకటేష్ ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో అనుమానం వచ్చిన జంగిలి వెంకటేష్ మోసపోయినట్లు గుర్తించి మర్రిగూడ పోలీసులను ఆశ్రయించాడు.

బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించినట్లు సమాచారం. డబ్బుల లావాదేవీలు, ఫోన్ సంభాషణలు, బంగారం పేరుతో చూపిం చిన ఫొటోలు, వీడియోలు తదితర అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



# కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్, ట్యూటర్స్ నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. నియామక ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎలాంటి ఖాళీలు ఉండకూడదని, సంబంధిత విభాగాలకు అభ్యర్థులు రాకపోతే వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఖాళీలన్నిటిని భర్తీ చేయాలని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ఏమైనా అత్యవసరన్ఫ్రాస్ట్రక్చర్ కావలసి ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ జెవిడిఎస్ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ఓడిస్, ఆర్ఎంవోలు పాల్గొన్నారు.

# చదువును ఆయుధంగా చేసుకుంటే పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :** విద్యార్థులు చదువును ఆయుధంగా చేసుకుంటే పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, భద్రత, మెరుగైన వసతులు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గురువారం పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలకు చేరుకున్న ఆయన వంటగది, తరగతి గదులు, విద్యాబోధన, వసతులు, విద్యార్థుల సంక్షేమం, భోజన నాణ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు

**విద్యార్థులతో ముఖాముఖి**

కలెక్టర్ 10 వ తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతమును అడిగి తెలుసుకున్నారు విద్యార్థులను బాగున్నారా అని పలకరించి యూనిఫామ్, సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు, హోంవర్క్ చేస్తున్నారా అని అడిగి ఇంగ్లీష్ హోమ్ వర్క్ ను, క్లాస్ వర్క్ ను పరిశీలించారు విద్యార్థులు హోంవర్క్ క్లాస్ వరకు మంచిగా చేయుట వలన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు ఇలాగే మంచిగా చదువుకొని స్కూలుకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. భోజనం, వసతులు ఎలా ఉన్నాయని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**క్రమశిక్షణతోనే లక్ష్యసాధన**

చదువుతో పాటు క్రమశిక్షణ, బాధ్యత, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యాలను చేరుకునేలా ఉపాధ్యాయులు నిరంతరం మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవీందర్ బాబు,ఉపాధ్యాయులు ఉపేందర్, నాగరాజు, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.